18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 21 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

## జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెను వినియోగించారని నిర్ధారణ :ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఏఆర్ డైరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ సప్లై చేసిన నెయ్యిలో ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెను వినియోగించారని నిర్ధారణకు వచ్చినట్లు టీటీడీ ఈఓ శ్యామల రావు స్పష్టం చేశారు. అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈఓ శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ లడ్డు క్వాలిటీ పడిపోయింది, నెయ్యి క్వాలిటీ తగ్గిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం సూచించారని తెలియజేశారు. తిరుమలలో అనేక సమీక్షలు అనంతరం నెయ్యి క్వాలిటీ బాగాలేదని స్పష్టమైందన్నారు. జంతు కొవ్వుతో కలిపిన నెయ్యి వాడినట్లు ల్యాబ్ రిపోర్టుల ద్వారా తెలుస్తోందని చెప్పారు. టీటీడీకి సొంత ల్యాబ్ లేని కారణంగా అక్రిడేటెడ్ ల్యాబ్‌లలో టెస్టింగ్ చేసుకొనే అవకాశం ఉంది. గతంలో పనిచేసిన అధికారులు టెస్టింగ్‌కు నెయ్యి



శాంపిల్స్‌ను పంపలేదో తెలియదన్నారు. రూ.75లక్షల ఖర్చుతో ల్యాబ్ ఏర్పాటు ఎందుకు చేయలేదో అర్థం కావట్లేదన్నారు. సరైన ల్యాబ్ ఫెసిలిటీ లేకపోవడంతోనే క్వాలిటీ కంట్రోల్ సిస్టం లేదనే నెపంతో అడల్ట్రేటెడ్ నెయ్యిని ఏఆర్ సంస్థ పంపారని తెలిపారు. తక్కువ రేటు కొనుగోలు చేయడం వల్లే క్వాలిటీ కంట్రోల్ లేకుండా అయ్యిందనే అంచనాకు వచ్చామన్నారు. రూ.320కి నెయ్యి టెండర్‌ను కోట్ చేసి

మిగతా 2లో

## రాష్ట్ర సుపరిపాలన చంద్రబాబుకే సాధ్యం

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



వివరాలు 4లో

# విచ్చలవిడిగా ఎర్రమట్టి అక్రమ రవాణా..!

### పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలంలో జాతీయ రహదారికి ఆనుకొనవన్న గ్రామాలలో చెరువులు గుంటలలో సంబంధిత తాజా మాజీ రాజకీయ నాయకులు విచ్చలవిడిగా ఎర్రమట్టి టిప్పర్లు, ట్రాక్టర్లు జేసీబీలతో అక్రమ రవాణా సాగిస్తున్నారు. రాత్రింబవళ్లు ఇచ్చలవిడిగా ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్న శ్రీకాళహస్తి రెవెన్యూ, ఇరిగేషన్ పోలీసులు పట్టించుకోవడం లేదు. దీని ఫలితంగా సంబంధిత చెరువులలో గుంతలు ఏర్పడి చెరువులు కళాహీనంగా మారుతున్నాయి. జిల్లా అధికారులు స్పందించి శ్రీకాళహస్తి మండలంలో ఎర్ర మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని సంబంధిత గ్రామాలు రైతులు కోరుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగడంతో శ్రీకాళహస్తి మండలం ఉడమలపాడు చెరువును కొంతమంది తాజా మాజీ రాజకీయ నేతలు ఎర్రమట్టిని విచ్చలవిడిగా విక్రయించి లక్షల రూపాయలు సంపాదించారు. ఉద్దేశ్ అనతి కాలంలో కోట్ల రూపాయలకు పండగలెత్తారని విమర్శలు వినవస్తూ వున్నాయి. ఉడమలపాడులో వున్న మూడు చెరువుల్లో గ్రావెల్ పుష్కలంగా ఉండడంతో రాజకీయ నాయకులు నేతలు పంట పండింది. చెరువులనే కాకుండా చెరువులు సమీపంలో రైతులు పంటపొలాల్లో కూడా గ్రావెల్లో దోచేస్తారని రైతులు వాపోతున్నారు. రహదారులు విస్తరణ పనులు శరవేగంగా జరగడంలో గ్రావెల్, మట్టి అవసరం. దీంతో కొంతమంది నాయకుల పంట పండిందని చెప్పక తప్పదు. వారికి పరోక్షంగా కొంతమంది రెవెన్యూ అధికారులు సహాయ సహకారాలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. రాజకీయ నేతలు అక్రమార్జనకు అటు నాటి పాలకులు, ఇటు అధికారులు సహాయ సహకారాలు మెండుగా ఉండటంతో గత ప్రభుత్వంలో కొంతమంది వైసీపీ నాయకులు పది తరాలకు సరిపడా ఆకలి తీర్చేసింది. అయితే చెరువులు, సమీపంలో ఉన్న పంట పొలాల్లో కూడా ఏనుగు లోతు తోడి ఎర్ర గ్రావెల్ దోచేశారని సమాచారం. కనీసం రైతుల అనుమతి లేకుండానే గ్రావెల్ దోచుకున్నారని విమర్శలున్నాయి. ఈ చెరువులో రెండు హైపవర్ విద్యుత్‌లైన్లు వెళుతున్న విషయం గమనించాల్సింది. హై పవర్ విద్యుత్ పోల్స్ చుట్టూ కూడా గ్రావెల్ తోడేయాడంతో పెను ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. అయితే కొంతమంది రైతులు తమ పంట పొలాల్లో గ్రావెలు తీయడం ఏంటని వైసిపి నాయకులను ఆరోజు ప్రశ్నిస్తే మమ్ములను ప్రశ్నిస్తావా? మీ అంత చూస్తాం అంటూ మాపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేశారని, కొంతమంది

మిగతా 2లో





# ఇటుక బట్టీలకు తరలిస్తున్న చెరువు మట్టి

### పట్టించుకోని సంబంధిత అధికారులు

**కోట(గూడూరు), మేజర్‌న్యూస్:** చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తూ పలువురు పెద్ద ఎత్తున అక్రమ సంపాదనకు దిగడంపై అధికార పార్టీలోనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కోట మండల కొత్తపాళెం వద్ద ఉన్న పెనకమ్మ చెరువులోని బంక మన్నును ఇటుక బట్టీలకు తరలిస్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు. రెండు రోజులుగా చెరువు మట్టిని తరలిస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెరువు మట్టిని విద్యానగర్ మీదుగా రాత్రి పగలు తేడా లేకుండా తిమ్మనాయుడుపాళెం ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు తెల్సింది. టిప్పర్‌ల కారణంగా విద్యానగర్, కోట పట్టణాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల అతి వేగం కారణంగా కోట పట్టణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురౌతున్నా పోలీసులు కూడ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా అక్రమ మట్టి తోలకాలను అరికట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వాదాయానికి గండి...** అక్రమ మట్టి తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు వైసిపి నాయకులు నేదురుమల్లి హరీశ్చంద్రా రెడ్డి ఆరోపించారు. పెనకమ్మ చెరువులో అక్రమ మట్టి తవ్వకాల కారణంగా చెరువు అస్థిత్వం ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. రైతులు పొలాలు మట్టి తోలుతుంటే పోలీసులు, ఇరిగేషన్ అధికారులు దాడులు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. అదే అధికార పార్టీ నాయకులు పగలు రాత్రి తేడా లేకుండా తోలుతున్నా పట్టించుకోక పోవడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. అక్రమ తవ్వకాలను నిరోధించాలని డిమాండ్ చేశారు.





## 2.7 కేజీల గంజాయి స్వాధీనం

### గంజాయి కేసులో ఐదు మంది ముద్దాయిలు అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్. ఆదేశాల మేరకు తిరుపతి పట్టణం అదనపు ఎస్పీ రవి మనోహర ఆచారి, తిరుపతి డిఎస్పి వెంకట నారాయణ పర్యవేక్షణలో, అలిపిరి సీఐ రామ కిషోర్, తన సిబ్బందితో శుక్రవారం ఉదయం 8గంటల సమయంలో తిరుపతి, జీవకోనలో మాటువేసి ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిల వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను శోధన చేయగా, చిన్న చిన్న పోట్లాల రూపంలో ఏ1 ముద్దాయి వద్ద మాత్రం 700 గ్రాములు, మిగతా వారి వద్ద 500 గ్రాముల చొప్పున, మొత్తం 2.7 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు వీటిని తిరుపతి పట్టణం నందు కావలసిన వారికి అమ్మేవారని తెలిసింది. ముద్దాయిలు వద్దకు గంజాయి వస్తున్న మార్గాలపై, ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారి గురించి కేసు దర్యాప్తు చేస్తున్నామని వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని అలిపిరి సిఐ రామ కిషోర్ తెలిపారు. ముద్దాయిల వివరాలు వెల్లడించారు. ఏ1 లోతిగడ్డ హరి బాబు, తిరుపతి. స్వస్థలం: కొత్తూరు, శ్రీకాకుళం. ఏ2 ముత్తుకూరు గోపీచంద్,(19) తిరుపతి, విద్యార్థి, ఏ3. వేదాల ఇస్రాయిల్, జీవకోన, తిరుపతి. ప్రైవేట్ ఉద్యోగి, ఏ4ఎల్ల చందు (19) ఎర్రమిట్ట, తిరుపతి, విద్యార్థి, ఏ5 బాల నేరస్తుడు అరుణోదయ నగర్, తిరుపతి.

## విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చందనముడి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జైభీమ్ ట్రస్ట్ వారి సహకారంతో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేయడమైనది. జై భీమ్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మల్లేపల్లి సంధ్యాదేవి గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా విద్యార్థులకు తిథి భోజనం అందిస్తున్నారు. అందులో భాగంగా చికెన్, వడ, పెరుగు, అరటి పండ్లు వడ్డించడమైనది. గ్రామంలో రక్తహీనతతో బాధపడే గర్భవతులను ఆశావర్కర్ ద్వారా తెలుసుకున్న ట్రస్ట్‌ఫౌండర్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు యం.వి.శేషయ్య రక్తహీనతతో బాధపడే గర్భిణీ పంతగాని రాజమ్మకు అవసరమైన ఖర్జూరం, వేరుశనగ, నువ్వుల ముద్దలను గ్రామ సర్పంచ్ బండి అరుణమ్మ చేతులమీదుగా అందించడమైనది. ట్రస్ట్ చెర్మన్ మాట్లాడుతూ మా ఈ జై బీమ్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా మా చేతనైనా సహాయ సహకారం అందిస్తున్నామని, పేద విద్యార్థులను గుర్తించి వారికి విద్యా సామగ్రి ఉచితంగా అందించడం విద్యార్థులకు యూనిఫామ్ అందించడం మొదలగు కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకట రమణమ్మ వైస్ చైర్మన్ వెంకయ్య సమీప పాఠశాలల ఉపాధ్యాయులు హుస్సేన్ బాబు, శ్రీనివాసులు, సతీష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌ని కలిసిన డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మానవవనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని యువగళం 100 కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్తూరు జిల్లా బంగారుపాల్యం మండలంలో కిడ్నీ డయా లసిస్ బాధితుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజు ల్లో ఏర్పాటు చేస్తానని ఇచ్చిన తొలి హామీ ప్రకారం శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముగించుకొని రోడ్డు మార్గాన తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న నారా లోకేష్‌ని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కలిసి వీడ్కోలు పలికారు.



## జనసైనికులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పార్టీ స్థాపించిన నాటి నుంచి నిరంతరం పోరాటం చేసి శ్రమించి అధికారంలోకి తీసుకొచ్చిన జన సైనికులకు నామినేటెడ్ పదవులలో మరింత మందికి అవకాశం కల్పించాలని రాష్ట్ర పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పసుపులేటి హరిప్రసాద్ అధినేత పవన్ కళ్యాణ్ తో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కోసం శ్రమించిన ప్రతి జన సైనికుడికి నామినేటెడ్ పదవులలో రాష్ట్రవ్యాప్తంగా అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.



## తిరుపతి ఆర్డీవో నిశాంత్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి ఆర్డీఓ నిశాంత్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోదియా ఆదేశాలు జారీ చేశారు. పుత్తూరు పెట్రోల్ బంకు ఎన్ఓసీకి లక్ష రూపాయిలు ఆర్డీఓ నిశాంత్ రెడ్డి లంచం డిమాండ్ చేసినట్లు విచారణలో తేలడంతో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## విచ్చలవిడిగా ఎర్రమట్టి అక్రమ రవాణా

(మొదటిపేజీ తరువాయి)

రైతులపై దాడి చేసినట్లు కూడా సమాచారం. దీంతో నేడు ప్రభుత్వం మారడంతో తమ గోడు అటు అధికారులకు ఇటు పాలకులకు వివరించడానికి రైతులు సమయాతమయ్యారని సమాచారం. ఉడమల పాడు చెరువు ఎర్ర గ్రావెల్ వల్ల కొంతమంది వైసీపీ నాయకులు రాత్రికి రాత్రే కోట్లకు పడగలెత్తారని తెలిసింది. ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తుంటే నాడు గ్రావెల్ తోడిన వైసీపీ నేతలు మచ్చుకు కూడా కానరావడం లేదని సమాచారం. అయినా కూడా కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయానికి పరిహారం ఇప్పించాలని, గ్రావెల్ తోడిన స్థానంలో కనీసం మట్టి నింపుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పాలకులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి శ్రీకాళహస్తి మండలంలో చెరువులు గుంటలలో గ్రావెల్ తోలకాలు ఆపాలని ఆప్రాంత రైతులు కోరుతున్నారు.

## జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెను వినియోగించారని నిర్ధారణ :ఈఓ

(మొదటిపేజీ తరువాయి)

నాసి రకం నెయ్యి పంపారని స్పష్టం చేశారు. మొదటి సారి ఎన్డీడీబీ ల్యాబ్ కు శ్యాంపుల్స్ పంపడం జరిగిందన్నారు. జులై 6, 2024వ తేది శ్యాంపిల్, జులై 12, 2024 తేదీల్లో నాలుగు శ్యాంపిల్స్ ల్యాబ్‌కి పంపించామన్నారు. వారం అనంతరం ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చాయని టెస్టింగ్‌లో చాలా అడల్ట్రేటెడ్ నెయ్యిగా మార్చారని పరిశీలనలో తెలిసిందన్నారు. లార్డ్ అంటే గట్టిగా ఉండే కొవ్వు అని అర్థం అన్నారు. నెయ్యిలో అది కూడా కలిసినట్లు తేలిందన్నారు. రిపోర్ట్‌లో చాలా అబ్నార్మల్ ఫలితాలు వచ్చాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. సెన్సరీ ల్యాబ్ ఒకటి ఏర్పాటు చేయనున్నామని, ఎన్డీడీబీ ల్యాబ్ రూ.75 లక్షలు విలువ చేసే పరికరాలు డొనేట్ చేస్తామని ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వెంకయ్య చౌదరి, చీఫ్ పిఆర్ఓ రవి పాల్గొన్నారు.

## ప్రసాదాలపై రమణ దీక్షితులు సంచలన వ్యాఖ్యలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ప్రసాదాలపై అనేక పిర్యాదులు చేశాం. ప్రసాదాలు నాణ్యత లేదని, దిట్టం సరైన పద్ధతితో చేయడం లేదని, రుచిలో కూడా మార్పు వచ్చిందని అప్పటి ఈఓ, చైర్మన్ల దృష్టికి తీసుకెళ్లాం. నా ఫిర్యాదులు కనీసం పట్టించుకోలేదు. గత ఐదేళ్ల పాలనలో నాసిరకం అన్న ప్రసాదం, నివేదించారు. సిఎంగా చంద్రబాబు అధికారం చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టారు. అనేక అంశాల్లో ప్రక్షాలన చేస్తూ వస్తున్నారు నేను ల్యాబ్ రిపోర్టర్ చూశాను. ల్యాబ్ రిపోర్ట్ అనుగుణంగా అందులో వెజిటబుల్ ఫ్యాట్, అనిమల్ ఫ్యాట్ ఉన్నట్లు తెలిసింది. నాణ్యతపై లోపాలు ఎత్తి చూపినందుకు నన్ను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసింది. కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారు అధికారులు .ప్రభుత్వ కేసుల వల్ల ఆలయానికి దూరంగా ఉండవలసి వచ్చింది. ఇప్పుడు శ్రీవారి కైంకర్యాలు ఎలా జరుగుతుందని, ఇప్పుడున్న ప్రధాన అర్చకులు చెప్పాల్సి ఉంది. ప్రశ్నించినందుకే నన్ను అనేక ఇబ్బందులకు గురి చేశారు. అయినా స్వామి వారి కైంకర్యాలు సజావుగా సాగాలని కోరుకున్న.ఆగమ శాస్త్రం అనుసారం నైవేద్య సమర్పణ జరగటం లేదు. కోవిడ్ సమయంలో దిట్టని తగ్గించారు చేయవలసిన దాని కన్నా తక్కువ చేస్తే అపచారమే. తక్కువ దిట్టం చేయడం అపచారం. ఆర్గానిక్ ప్రసాదంను వ్యతిరేకించా. స్వామి వారికి కొన్ని వేల సంవత్సరాలుగా వస్తున్న ఆచారం ప్రకారమే అన్న ప్రసాదం నివేదించాలని స్పష్టం చేశా. పాడైపోయిన అర్చక వ్యవస్థను, ఆలయ నిర్వహణను గాడిన పెట్టేందుకు నాకు ఓ అవకాశం ఇవ్వాలని కోరా. శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు ఏవి రమణ దీక్షితులు, మీడియా సమావేశంలో వెల్లడించారు.



## మెకానిక్స్ సంక్షేమమే కార్మిక శాఖ లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మెకానిక్ వృత్తి జీవనోపాధిగా నిరంతరం శ్రమిస్తున్న మెకానిక్స్ అభ్యున్నత కోసం కార్మిక శాఖ నిరంతరం కృషి చేస్తుందని కార్మిక శాఖ కమిషనర్ ఎస్.చిన్న లాలప్ప తెలిపారు. గాంధీభవన్ ఆవరణలో తిరుపతి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నెలవారి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్‌తో పాటు కార్మిక శాఖ అధికారులు ప్రవీణ్ కుమార్, శ్రీమన్నారాయణ, రాజయ్య హాజరయ్యారు. వాళ్లు మాట్లాడుతూ కార్మిక శాఖ నిబంధనలు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్మికుల చట్టం ప్రకారం బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్మిక శాఖలో ప్రతి ఒక్క మెకానిక్ రిజిస్ట్రేషన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ స్కీమ్ గుర్తింపు కార్డులు పొంది తద్వారా కార్మిక సంక్షేమ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న కార్మిక సంక్షేమ పథకాలు ప్రతి మెకానిక్ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్మికుల కుటుంబంలో భవన నిర్మాణ కార్మికులు, కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డు పొంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న కార్మికులు సమయం పూర్తయిన తర్వాత తప్పనిసరిగా తిరిగి రెన్యువల్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవులు ముని రెడ్డి, కార్యదర్శి జలంధర్, ఉపాధ్యక్షుడు ప్రభు, కోశాధికారి గౌస్ బాషా, సహాయ కార్యదర్శి గురునాథ చారి, కమిటీ ఇన్చార్జి సోము, లక్ష్మణరావు, కేశవ, పాపయ్య, రాము, మెకానికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌గా శాంతి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్‌గా నాటారి శాంతి శుక్రవారం అదనపు భాధ్యతలు చేపట్టారు. ఈమె సూళ్లూరుపేట మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్నారు. ఇటీవల కమిషనర్‌గా పనిచేస్తున్న చెల్లుబాయిని గంగా ప్రసాద్‌ను ఆత్మకూరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నారాయణరెడ్డి కమిషనర్‌గా గత రెండు రోజులు ముందు బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. మరి ఇంతలో నాటారి శాంతి పేరు రావడం విశేషం.

## ధర్మరాజుల ఆలయంలో పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు విద్యార్థులకు విద్యాసామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యాసామగ్రిని విద్యార్థులకు వితరణ చేసిన పాఠశాల ఉపాధ్యాయుని లీలావతిని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు నాగరాజు రెడ్డి, వెంకటాద్రి నాయుడు, శ్రీరామ నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కావలి వారి పల్లె పంచాయతీలో శుక్రవారం తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాల పరిధిలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి వారి పల్లి సర్పంచ్ చంగల్ రాయులు. వార్డ్ మెంబర్ వేణుగోపాల్ పంచాయతీ సెక్రటరీ బేబీ రాణి. గుణశేఖర్, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం, రాముసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ రెసిడెన్షియల్‌కు ఫర్నిచర్ పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** కోటలోని మహాత్మ జ్యోతిరావ్ బీసీ బాలుర గురుకుల పాఠశాలకు వాకాడు మండలానికి చెందిన టిడిపి నాయకులు పంత్రంగం అరుణ్‌కుమార్, చరణ్‌రెడ్డిలు దాతృత్వంతో శుక్రవారం ఫర్నిచర్ అందజేశారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ కోట లోని మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీబాలుర గురుకుల పాఠశాల, కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌కి సంబంధించి తమవంతు బాధ్యతగా కుర్చీలను అందజేశామన్నారు. కోట, వాకాడు, ఎస్సీ, బిసి, ఎస్టి గురుకుల పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించడంలో తమ వంతు బాధ్యతగా తీసుకుంటామని సంబంధించిన పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. అరుణ్ కుమార్, చరణ్ రెడ్డిలకు బీసీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన వైద్య బృందం

**తిరుపతి వైద్యం, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీ వైద్య బృందంశుక్రవారం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ, వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎ.చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి సూపరిట్‌ంటెంట్ డాక్టర్ జి.రవిప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే కొన్ని వ్యాధులు పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యశాలలను, వైద్య కళాశాలలను భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు రోగులకు, మెరుగైన వైద్యం అందించడం ప్రధాన ఉద్దేశంతో అన్ని సదుపాయాలు చేయడం జరుగుతుందన్నారు.



## 30న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించనున్నట్లు కోపరేటివ్ శాఖ సీనియర్ అసిస్టెంట్, సింగల్ విండో పర్సన్ ఇంచార్జ్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాజనసభలో 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నిర్వహించిన లావాదేవీల పైన జరిగిన ఆడిట్ రిపోర్ట్‌ను సభ ముందు ఉంచనట్లు చెప్పారు. గత రెండు సంవత్సరాల నుంచి సంఘంలో ఆర్థిక లావాదేవీలు జరపని వారిని, సంఘంలో సభ్యత్వం ఉండి కూడా ఎలాంటి భూములు లేని వారిని,సహకార సంఘం పరిధిలో లేని గ్రామాలలో ఉండే వారిని, గ్రామాలు విడిచి వెళ్లిన వారిని, మృతి చెందిన వారిని సభ్యత్వం నుంచి తొలగించుటకు చర్చించనున్నామన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 23వ తారీఖున తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రకటించిన ఆదేశాల మేరకు కంప్యూటరీకరణలో భాగంగా సభ్యులు ఆధార్ కేవైసీ అప్డేట్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పర్సన్ ఇంచార్జ్ సంఘ అభివృద్ధికి ప్రవేశపెట్టనున్న పలు అంశాలను గురించి మహాజనసభలో చర్చించనున్నామని తెలియజేశారు. సభ్యులు తప్పకుండా మహాజన సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని నగరపాలక ఆరోగ్య అధికారి డా.అనిల్ కుమార్‌నాయక్ పిలుపునిచ్చారు. నగర కమిషనర్ పి.నరసింహప్రసాద్ ఆదేశాల మేరకు నగరంలో జైహింద్ పాఠశాలలో విద్యార్థులు, మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ర్యాలీ, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంహెచ్వో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానవుల ఆరోగ్యం బాగుంటుందని, ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాగాలమ్మ ఆలయం వద్ద నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. నగరంలోని అన్ని వార్డుల పరిధిలో నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకనాంథం, నరసింహ, హెచ్ఎంలు బాలసుబ్రహ్మణ్యం, ముక్తార్ అహ్మద్, కల్పన, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ పౌష్టికాహార మాసోత్సవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో రంగాపురం అంగన్ వాడి కేంద్రం నందు వర్కర్ చిలకమ్మ అధ్యక్షతన పోష్టికాహార మాసోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మాసోత్సవ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా ముఖ్య అతిథిగా హాజరైనారు. సమావేశానికి మునుపు బ్యానర్ పట్టుకొని పురవీధుల్లో విద్యార్థులు స్థానిక ప్రజలతో కలిసి నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఉంటుందని అక్కడ వచ్చిన గర్భవతులు బాలింతలకు వివరించారు. ఈ మాసోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రం నందు నిర్వహించి గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పిస్తామన్నారు. అంగన్వాడి పరిధిలో ఉన్న గర్భవతులు బాధితులు, సెంటర్లో అందించే పౌష్టికాహారాన్ని తప్పని సరిగా వినియోగించుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేయడం వలన మహిళల్లో రక్తహీనత పెరిగి పుట్టే బిడ్డలు బలహీనులుగా జన్మిస్తారని తెలిపారు. మహిళల్లో రక్తహీనత నివారించాలంటే విరివిగా పౌష్టికాహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నివారిస్తే పిల్లలు బలవంతులుగా ఎదుగుతారని తెలిపారు. మీ ప్రాంతాల్లో బాల వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం అనీలా మహిళల్లో రక్తహీనత, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు మీ సమీపంలో ఉన్న ఏఎన్ఎం,లేక డాక్టర్ ను సంప్రదించి తగు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేయడం వలన మనిషి ప్రాణానికే ప్రమాదం ఉంటుందని వివరించారు. జిఎంఎస్ కే.నాగమణి మాట్లాడుతూ మహిళలకు ఏదైనా సమస్యలు ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకుని వస్తే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లత, అంగనవాడి హెల్పర్ పరిమళ, స్థానికులు, గర్భవతులు పాల్గొన్నారు.

## శ్రీశక్తిపీఠం చేరుకున్న కుర్తాళం శంకరచార్యులు, సిద్ధేశ్వరానంద భారతి మహా స్వామీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వారణాసి మహాక్షేత్రంలో చాతుర్మాస దీక్షను సంపూర్ణంగా పూర్తిచేసుకున్న కుర్తాళం శంకరాచార్య, శ్రీశక్తి పీఠం పరమాచార్య జగద్గురు సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి, మంత్రమహేశ్వరి శక్తి పీఠాధీశ్వరి, రమ్యానందభారతీ స్వామిని తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు కట్టపై వెలసిన శ్రీశక్తిపీఠంకు చేరుకున్నారు. అంతకు ముందు విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న వీరికి స్థానిక భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీశక్తి పీఠంలో నవరాత్రి ఉత్సవాలం కన్నుల పండుగ జరగనున్నాయని ప్రజలందరూ విచ్చేసి అమ్మవారి ఆశీస్సులను పొందాలని పిలుపు నిచ్చారు.



## అవగాహనతోనే క్యాన్సర్ నివారణ సాధ్యం : డాక్టర్ చైతన్య

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకుని నిర్ణీత వ్యవధిలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం, ధూమపానం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం తదితర మార్గాల ద్వారా వ్యాధి రాకుండా నివారించుకోవచ్చని దొరవారిసత్రం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి.చైతన్య తెలియజేశారు. స్విమ్స్, శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలోని కొత్తపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉచితంగా క్యాన్సర్‌స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వి.చైతన్య మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతుందన్నారు. 40ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాగాఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటిక్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో సెప్టెంబరు 23న పోలిరెడ్డిపాళెం, 25న యెకొళ, 27న వేనుంబాకలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ చైతన్యభాను, సర్పంచ్ నాగూరయ్య, పంచాయతీ కార్యదర్శి కుప్పుస్వామి, నాయకులు రవీంద్రనాయుడు, నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, రాజేశ్వరి, తస్లీమ్, జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం, సురేఖ హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య ఆశా వర్కర్లు సునీత, సుభాషిని పాల్గొన్నారు.



# శ్రీవారి లడ్డూ పోటును శుభ్రపరచండి

**లేదా కొత్త లడ్డూ పోటును నిర్మించాలి..**

**శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన గత టీటీడీ పాలక మండలి చైర్మన్, ఈవో, సభ్యులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి - జనసేన పార్టీ ఇన్‌చార్జి కిరణ్ రాయల్**



తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: తిరుమలలో శ్రీవారి లడ్డూ పోటును శుభ్రపరచండి లేదా కొత్త లడ్డూ పోటును నిర్మించాలని రుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఎండోమెంట్ అధికారిని కోరారు. శుక్రవారం విజయవాడలో ఎండోమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణను తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కలిసి వినతిపత్రం అందజేసి తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూలో జంతువుల కళేబరాల నుంచి తీసిన కొవ్వుతో తయారు చేసిన నాసిరకమైన నెయ్యిని వాడి శ్రీవారి ప్రసాదమైన పవిత్రలడ్డూను అపవిత్రం చేసిన గత టీటీడీ పాలకమండలిపై, పాలక మండలి సభ్యులపై, ఉన్నతాధికారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, శిక్ష పడేలా చేయాలని, శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా క్షోభకు గురి చేసిన వారిని ప్రతి ఒక్కరినీ శిక్షించాలని కిరణ్‌రాయల్ కోరారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



ఐరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉగ్రవాదులు అని సంబోధించారు అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం రాహుల్ గాంధీ పార్లమెంట్లో హిందువులు హింసవాదులు అని సంబోధించడం అదేవిధంగా భారతదేశంపై విదేశాలలో విషపూరిత వ్యాఖ్యలు చేయడం దేశంలో మతకల్లోలు సృష్టించడం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అఖండ భారతాన్ని ముక్కలు చేసిన ఘనత వారి తాతది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముక్కలు చేసిన ఘనత రాహుల్ గాంధీ తల్లిది, 70 సంవత్సరాలుగా దేశంలో వివిధ కుంభకోణాలకు పుట్టినిల్లు, పాకిస్తాన్ ప్రేమించే వాళ్ళు, భారతదేశ సైనికులు సర్జికల్ స్ట్రైక్ చేసింది అని చెప్పితే సాక్షాలు అడిగే వాళ్లు, ఆర్టికల్ 370 ని మళ్ళీ పునరుద్ధిస్తాం అనేవారు, ఇలాంటి ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సహించి ఓర్పుతో ఉన్న వారి మితిమీరిన ఆగడాలకు హద్దు అదుపు లేకుండా నిన్న వారు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ ఐరాల మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు కాణిపాకం, అగరాంపల్లి ఆర్చి వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది. మండల అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ బిజెపి నాయకులు తీవ్రవాదులు అని సంబోధించి బిజెపి నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరాల మండల ప్రధాన కార్యదర్శి బి.పరదేశి, కేవీ.రమణ, మండల ఉపాధ్యక్షుడు బి.ప్రకాష్, మండల యువ మోర్చా అధ్యక్షుడు సి.అశోక్, చిత్తూరు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు మునీంద్రఆచారి, ఓబిసి జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, నాగభూషణం పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్‌కు స్వాగతం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం రాజ్ హోటల్ దగ్గరకు చేరుకున్న ఆయనకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. పార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. అందరి సమన్వయంతో సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించి సభ్యత్వాన్ని పెంచే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, పొన్నగంట భాస్కర్, మల్లారపు రవి, ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, టి సుబ్రమణ్యం రెడ్డి, మురళి, పనిభూషణ రెడ్డి, జనార్ధన రెడ్డి మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సినీ దర్శకుడు కొరటాల శివ



తిరుమల, మేజర్‌న్యూస్: ఈ నెల 27 వ తేది దేవర సినిమా విడుదల సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న.స్వామి వారి ఆశీస్సులతో సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకున్న.ఈవెంట్స్ అన్ని హైదరాబాద్‌లో సాగుతున్నాయి. సినిమా విడుదల అనంతరం సక్సెస్ మీట్ ఎక్కడ జరపాలని ఇంకా నిర్ణయం తీసుకోలేదు అని కొరటాల శివ తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎండి కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జీవకోన గంగమ్మ ఆలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని తొలి రోజు రాజీవ్ గాంధీ కాలనీలో ప్రారంభించారు. 26 తేదీ ఎంఆర్ పల్లి లో జరిగే సభతో మొదట విడత ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముగుస్తుంది. ఈ సందర్భంగా ప్రజా వేదిక సభలో ఎన్డీఏ నాయకులు పాల్గొని వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాల కరపత్రాలను స్థానికులకు ఎమ్మెల్యే అందించి ఇళ్ళ గోడలకు స్టిక్కర్స్ అంటించారు. అనంతరం తిమ్మినాయుడుపాలెం హరిజనవాడలో కరపత్రాలను పంపిణీ చేసే స్టిక్కర్స్ ప్రతి ఇంటికి ఎన్డీఏ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అంటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నిలబెట్టుకున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమది చేతల ప్రభుత్వమని నిరూపించారని తెలియజేశారు. రూ. 3వేల నుంచి రూ. 4 వేలకు పెన్షన్ పెంచడమే కాక చెప్పిన మాట ప్రకారం పెండింగ్ మూడు వేలు కలిపి రూ. 7వేలు అందించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదన్నారు. కక్షసాధింపు చర్యలతో రాష్ట్రాన్ని అథోగతిపాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని, సూపర్ సిక్స్ ను విమర్శించే అర్హత లేదన్నారు. మెగా డిఎస్సీ ని ప్రకటించి నిరుద్యోగులకు భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకే దక్కుతుందన్నారు. రాజీవ్ గాంధీ కాలనీలో నీటి సమస్య తీర్చేందుకు వ్యక్తిగతంగా జేఎంసి ట్రస్ట్ నుంచి రెండు ఆర్వో ప్లాంట్లను త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నేతలు నరసింహ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, అన్నా రామకృష్ణ, అన్నా అనిత, మహేష్ యాదవ్, మన్యం శ్రీనివాసులు, కుమారమ్మ, శ్రీనివాస్ యాదవ్, వెంకటరత్నం, జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, రాజారెడ్డి, పూసా మాధవ రావు, భాను, బాబ్జీ, ఆముదాల వెంకటేష్ రాయల్, చందు బిజెపి నాయకులు శరత్, జనసేన డివిజన్ అధ్యక్షులు మోహన్, పురుషోత్తం, సుధాకర్, వీర, సురేష్ పాల్గొన్నారు.



# రాష్ట్ర సుపరిపాలన చంద్రబాబుకే సాధ్యం ఎమ్మెల్యే గురజాల



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: ఏపీ రాష్ట్రాన్ని సుపరిపాలన చేయగలిగే నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం 6 గంటలకు చిత్తూరు నగరం లోని స్థానిక సంతపేట నందు గల పి ఎన్ సి నగర పాలకొన్నత పాఠశాల క్రీడా మైదానంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల సుపరిపాలనలో భాగంగా "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఒక్క రాజధాని ప్రకటించి దాని రూపకల్పన చేసిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రతి నెల 1వ తేదీ నే పింఛను, పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు, వరద సమయంలో బాధితులను సకాలంలో ఆదుకొని ప్రాణనష్టం జరగకుండా కాపాడిన ఏకైక నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు ని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. భవిష్యత్తులో మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , మాజీ మేయర్ కటారి హేమలత , మేయర్ కుమారి అముద, టీడీపి సీనియర్ నాయకులు వసంత్ కుమార్ , బిజెపి పార్టీ నాయకులు అట్లూరి శ్రీనివాసులు, రామభద్ర, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, 45వ వార్డు ఇంచార్జ్ సిఎం విజయ, 46వ వార్డు ఇంచార్జ్ సురేష్ , 47వ వార్డు ఇంచార్జ్ ఉదయ్ , నగర పాలక సంస్థ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పితృపక్షం అన్నదానంలో పాల్గొన్న మేయర్ శిరీష



తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : తిరుచానూరు యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన పితృపక్ష అన్నదానం నాల్గవ రోజు కార్యక్రమంలో మేయర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 16 రోజుల పాటు నారద పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పితృపక్షం అన్నదానంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మేయర్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ భాద్రపద పూర్ణిమ నుంచి అమావాస్య వరకు మొదటి రోజు నుంచి చివరి రోజు వరకూ 16 రోజులు పితృ దేవతలను తృప్తి పరచే పనులు చేయటం ద్వారా పితృ రుణం తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. నారదపీఠం అన్నదాన సమాజం ఆధ్వర్యంలో 16రోజులు రుచికరమైన భోజనాన్ని అందించటం వల్ల ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్న వారికి వారి వారి పితృదేవతల ఆశీస్సులు అందుతాయన్నారు. పితృ దేవతల అనుగ్రహంతో ఎంతోకాలంగా తీరని కోరికలు ఉంటే కూడా నెరవేరతాయని, శ్రేయస్సు పొందగలుగుతారన్నారు. స్వయంగా ఆమె పలువురికి అన్నం వడ్డించారు. తిరుచానూరు, యోగిమల్లవరం నుంచి వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి, మూలమూర్తి శేషవస్త్రం ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో నారదపీఠం వ్యవస్థాపకులు దినేష్ స్వామి, శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణ మండలి సభ్యులు డాక్టర్ వేణుగోపాల్, మేడసాని సురేందర్ నాయుడు, రూపేష్, దీప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరే దాడి చేసినా ప్లాస్టిక్ కవర్లు తిరుపతిలో ప్రత్యక్షం

**- ఎక్కడ చూసినా స్వేచ్ఛగా దొరుకుతున్నాయి**
**-ప్రజల్లో చైతన్యం రావాలి...మేధావులు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** గత రెండు రోజుల క్రితమే స్వయంగా మున్సిపల్ కమిషనర్ మౌర్య సంబంధిత అధికారులతో కలిసి తిరుపతిలో అతిపెద్ద మార్కెట్ అయిన ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ నందు ప్లాస్టిక్ భూతానికి వ్యతిరేకంగా దాడి చేయడం జరిగింది. అయితే దాడి చేసి రెండు రోజులైనా కాకముందే తిరిగి అదే మార్కెట్లో స్వేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లు చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతీ షాపులోను దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ భూతాన్ని పూర్తిగా నిషేధించాలని ఒకపక్కన ప్రభుత్వం, అధికారులు ప్రయత్నిస్తుంటే మరొక పక్క షాపుల్లో స్వేచ్ఛగాను, నిర్భయంగా ప్లాస్టిక్ కవర్లకు వ్యతిరేకంగా మున్సిపల్ ఆధ్వర్యంలో దాడులు జరిగాయన్న భయం కూడా లేకుండా అందిస్తున్నారంటే వీరిని ఏమనాలి? ప్రజలకు ఇప్పటికే అందుబాటులోకి నూలు బ్యాగులు ఉంటున్నా, పేపర్లతో చేసినటువంటి బ్యాగులు సైతం అందుబాటులో ఉంటున్న వాటిని కాదని తక్కువ ధరకు వస్తున్నాయని కారణంతో అతి పలుచనైన ప్లాస్టిక్ కవర్లను అందుబాటులో ఉంచుతున్నారు . ఇటువంటి ప్లాస్టిక్ తో ప్రమాదం అని తెలుసినా, ప్రభుత్వం దీనిపై నిషేధం విధించిన పట్టించుకోని షాప్ యజమానులు వీటిని నిర్భయంగా అమ్ముతూ లేదా వస్తువులు కొన్న వారికి వీటిలోనే వస్తువులను కట్టి ఇస్తున్నారు. ఇప్పటికైనా తూ తూ మంత్రంగా అధికారులు పనిచేయకుండా ఖచ్చితమైన నిర్ణయంతో అధికారులు పనిచేయగలిగితే ప్లాస్టిక్ అనే భూతాన్ని పూర్తిగా అరికట్టవచ్చని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అభిప్రాయం కాకుండా ప్రజల్లోను సంబంధించిన అధికారులు చైతన్య కలిగించే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం మంచిదని, అలాగే విద్యార్థులలోనూ ప్లాస్టిక్ వలన జరిగే నష్టాలను భవిష్యత్తులో ప్లాస్టిక్ వలన ఎలాంటి ప్రమాదం ఉందో తెలియజేస్తే వీలైనంత వరకు ప్లాస్టిక్ ని దూరంగా ఉంచవచ్చునని మేధావులు ఆశిస్తున్నారు . ప్రజలు సైతం ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన కలిగించాలని కోరుతున్నారు. ముందుగా ప్రజల్లో చైతన్య రావాలని అదేవిధంగా యువత ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ చైతన్యం తెచ్చేందుకు కృషి అవసరం కోరుతున్నారు. ప్రజల్లోనూ తగు కార్యక్రమాలు నిర్వహించి చైతన్య తేవాలని కోరుతున్నారు.



# పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- నగర కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమీషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా సంతపేట పీఎస్సీ హై స్కూల్ మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణను తనిఖీ చేసి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం కమిషనర్ వన్నియర్ బ్లాక్, బజార్ స్ట్రీట్, హైరోడ్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా, సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఉదయం 8 గంటలకల్లా ప్రధాన రహదారులు, వీధులు శుభ్రం చేసే పనులు పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. డంపర్ బిన్లలో చెత్త సకాలంలో క్లియర్ చేయాలని, డంపర్ బిన్ల వద్ద అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశించిన సమయం వరకు పారిశుద్ధ్య కార్మికులు పనులు చేసేలా పర్యవేక్షించాలని వార్డు కార్యదర్శులు, సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ లోకానాథం పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం చెల్లించకుంటే భూములు దున్నేస్తాం

**- రైతులు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు పరిహారం చెల్లించకుంటే భూములు దున్నేస్తామని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు హెచ్చరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పల్లం, పల్లంపేట దళిత, గిరిజనులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ.. పల్లం, పల్లంపేట. ఇనగలూరు జగ్గారాజు పల్లి. దళితవాడ పేదలకు భూ పరిహారం తక్షణమే చెల్లించకపోతే దళిత, గిరిజనులు భూములు దున్నుకుంటారన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యం.. అధికారులు చేతివాటం కారణంగా పేదలకు అన్యాయం జరిగిందన్నారు. దళిత గిరిజనులు అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో వైసీపీ నేతలు, అధికారులు సంపూర్ణంగా ఫలితాలు పొందారన్నారు. దళిత, గిరిజనుల భూములకు పరిహారం చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన అధికారులపై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని రామానాయుడు డిమాండు చేశారు. పల్లం దళితవాడలో 30 కుటుంబాలకు పైగా సుమారు 45 ఎకరాలకు చెల్లించాల్సిన భూ పరిహారాన్ని చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. ఇది దళిత గిరిజనులను మోసం చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి రైతు దగ్గర డి- నమూనా పట్టా, వన్ -బి పత్రాలు ఉన్నాయని... వీటిని అధికారులు తీసుకొని పేదల దగ్గర సంతకాలు కూడా చేయించుకున్నారన్నారు. అయినా నేటికీ వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమంపై ప్రస్తుత ప్రభుత్వమే వెలుగులోకి తీసుకురావాలని రామానాయుడు డిమాండు చేశారు. టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణలో భాగంగా పొలం దళితవాడకు చెందిన 500 ఎకరాల భూమిని సేకరించారన్నారు. వైసీపీకి చెందిన వారికి ముందస్తుగా డబ్బులు చెల్లించారన్నారు. రెండో, మూడవ దఫా పేరుతో ఇప్పటివరకు కొంతమంది దళిత గిరిజనులకు పరిహారం చెల్లించలేదన్నారు. ఇందుకు బలమైన కారణం వారందరూ టీడీపీ కార్యకర్తలే అన్నారు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన వారిని గుర్తించి కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే భూ పరిహార చెల్లింపులు చెల్లించకుండా అప్పటి నాయకులు దగా చేశారని ఆయన మండిపడ్డారు. ఇపుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయినా భూ పరిహార బాధితులను గుర్తించి తక్షణమే పరిహారం చెల్లించి దళిత గిరిజనులు ఆదుకోవాలని ఆయన డిమాండు చేశారు. లేదంటే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎవరి భూముల్లో వారు భూములు దున్నుకోవడానికి సిద్ధపడుతున్నారన్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అండగా ఉండి వారి భూముల్లో వారికి దక్కేలా పోరాటం చేస్తామని రామానాయుడు హెచ్చరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ... దళిత గిరిజన పేదల భూములకు పరిహారం ఇవ్వనందుకు గాను తిరుపతి కలెక్టరు కార్యాలయం వద్ద గజ్జ గట్టి గొంతెత్తి డప్పు కొట్టి అవినీతి అధికారుల బాగోతాన్ని బట్టబయలు చేస్తామన్నారు. అవినీతిపై పాటలు పాడుతూ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి మించల శివకుమార్, స్థానిక నాయకులు రామయ్య, సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, సుబ్రహ్మణ్యం, చిన్నమ్మ, రామమ్మ తదితరులు పాల్గొన్నారు.





# అన్న క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నిరుపేదలకు రుచికరమైన దొరికే అన్న క్యాంటీన్ లను శుక్రవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ప్రారంభించిన అన్న క్యాంటిన్‌లను తిరిగి నేను ప్రారంభించడం చాలా సంతోషంగా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం నిరంకుశ వైఖరితో మూసి వేయబడిన అన్నా క్యాంటీన్లను శ్రీకాళహస్తిలో తిరిగి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్ తిరిగి ప్రారంభించారు. నారా చంద్ర బాబు నాయుడు పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ అన్నా క్యాంటీ న్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని శ్రీకాళహస్తిలో రెండు క్యాంటీన్లను ప్రారంభిం చడం నియోజకవర్గంలో మరో రెండు క్యాంటీన్లు కావాలని కోర డం జరిగిందని త్వరలో వాటిని కూడా ప్రారంభిస్తామని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమిది మంచి ప్రభుత్వం - ఎమ్మెల్యే బొజ్జల

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలో అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరిని వదిలే సమస్య లేదంటూ ఘాటు హెచ్చరికలు చేసిన శ్రీకాళహస్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు అవ్వడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్యక్రమాన్ని రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారకరామా నగర్ లో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రేణిగుంట, తారకరామా నగర్ ను అధునాతన పద్ధతిలో మార్పు చేయడమే మా పార్టీ ప్రధాన లక్ష్యం ఈ ప్రాంతంలో రోడ్లు,వీధి దీపాలు,నీటి సమస్యలు,డ్రెయినేజీ సమస్యలను త్వరగా అభివృద్ధి చేయమని పంచాయితీ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ ప్రాంతంలో పోలీసులు కూడా సమస్యంటు మీవద్దకు వచ్చిన సామాన్యులను కూడా గౌరవంగా పలకరించి వారి సమస్యలను తీర్చే విధంగా సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. రేణిగుంట మండల పరిధిలో జరిగినటువంటి రేణిగుంట మండల పరిధిలో జరిగినటువంటి భూకబ్జాలపై ప్రత్యేక కమిటీని నియమించడం



జరిగిందన్నారు. భూకబ్జాలకు పాల్పడిన వారిలో తమపార్టీ వారు ఉన్నాకూడా ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. అలాగే 67 లక్షల రూపాయలు ఎంపి నిధులతో స్మశానవాటికలను మరమత్తులు చేస్తాం అని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యం పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు అందులో భాగంగానే ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించాం అన్నారు రానున్న రోజుల్లో రేణిగుంట,ఏర్పేడు లో కూడా క్యాంటీన్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాష, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచడం మానవ మనుగడకు కీలకం : కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెంచటం అన్నది మానవ మనుగడకు కీలకం అని అన్నారు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య . స్వచ్ఛతా హీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని వైకుంఠపురం ఆర్చి రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలను తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అన్నారు. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని సంరక్షిస్తేనే భావితరాలకు మనం మంచి వాతావారణాన్ని అందించిన వారమవుతామని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం గోపి శెట్టిపల్లి పంచాయతీ దళితవాడలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు, రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. గ్రామంలో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** స్థానిక సిఐటియు కార్యాలయంలో తిరుపతి జిల్లా ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులు సమస్యలపై చర్చించారు. ఆర్టీసీలో నూతన రిక్రూట్మెంట్లు చేయాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, మహిళలు ఉచిత ప్రయాణంపై తమ యూనియన్ ఇచ్చిన సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జిలాని భాష, రాష్ట్ర కోశాధికారి దివాకర్ డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి సిఐటియు కార్యాలయంలో తిరుపతి జిల్లా ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు జిలాని భాష, రాష్ట్ర కోశాధికారి దివాకర్ విచ్చేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ఫెడరేషన్ తరపున రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జిలాని భాష, కోశాధికారి దివాకర్‌లు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ కార్మికులకు ప్రయోజనం లేని విధంగా మారిందని వాపోయారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు, పెన్షనర్స్‌కు ఇవ్వాల్సిన ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో నెల నెల పెద్ద సంఖ్యలో రిటైర్మెంట్ అవుతున్నారని, దీని దృష్ట్యా నూతన రిక్రూట్మెంట్లు చేయాలని డిమాండ్ చేశారు. నైట్ డ్యూటీ డ్రైవర్లకు ఇవ్వవలసిన నైట్ డ్యూటీ అలవెన్స్ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ వరకు మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి తాము నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేశామని తాము ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశామని వాటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి కొత్త బస్సులను అద్దె బస్సులు కాకుండా ప్రభుత్వం తరపున కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణయ్య, గురవయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సులోచనమ్మను పరామర్శించిన నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడు పేట ఎస్‌జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ తల్లి సులోచనమ్మను శుక్రవారం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మెడికవర్ హాస్పిటల్‌లో పరామర్శించారు. సులోచనమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ ఆమెను పరామర్శించారు. సులోచనమ్మ పూర్తి ఆరోగ్యవంతురాలుగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## ఇంటి నుండి వెళ్లిన ఇద్దరు మైనర్ బాలికలను తల్లిదండ్రులకు అప్పగింత

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి పట్టణం నందు రాఘవేంద్రా నగర్, జీవకోన నందు వెంకటగిరి స్కూల్ నందు 10 వ తరగతి చదువుతున్న ఇద్దరు మైనర్ బాలికలను తమ తల్లి,దండ్రులు సరిగా చదవడం లేదని మందలించగా, ఇంటి నుండి అలిగి ఎటో వెళ్ళిపోయినారు. ఇందుపై వారి తల్లి,దండ్రులు తిరుపతి అలిపిరి పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా, సదరు పిర్యాదుపై పై కేసు నమోదు చేసి, అలిపిరి ఇన్స్పెక్టర్ %్రూమీ% రామ కిశోర్ వారి ఆద్వర్యములో రెండు బృందాలు ఏర్పాటు చేసి, పై బాలికల కోసం వెదకగా విజయనగరం జిల్లా, పార్వతి పురం నందు సంచరిస్తుండగా, సెల్ ఫోన్ ఆధారంగా అలిపిరి ఇన్స్పెక్టర్ వారి ఆచూకీ కనుకొని, సదరు బాలికల కోసం మహిళా %ూూ×% పద్మావతి ని పంపగా, వారు సదరు బాలికలను, క్షేమంగా వారి తల్లి,దండ్రులకు 24 గంటలలో అప్పగించడమైనది సదరు బాలికల తల్లి, దండ్రులు అలిపిరి ఇన్స్పెక్టర్ %్రూమీ% రామ కిశోర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీల బాంధవుడు..చంద్రబాబు నాయుడు

**- టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బీసీలకు తొలి నుంచి అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనని,ఈ వర్గాలకు ఆపద్బాంధవుడిగా చంద్రబాబు నాయుడు నిలిచిపోతారని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల కాలంలో బీసీలు చితికి పోయారని, తీవ్రమైన అణచివేతకు గురై నష్టపోయారని చెప్పారు.ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సీఎం గా చంద్రబాబు నాయుడు వారికి పూర్వ వైభవం తీసుకురావడానికి పనిచేస్తున్నారని తెలియజేశారు. బీసీ డిక్లరేషన్ మేరకు బీసీల రక్షణ చట్టం రూపకల్పనకు చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు.చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం పట్ల బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. పెండింగ్ లో ఉన్న 110 కోట్ల రూపాయల డైట్ చార్జీల బకాయిలను విడుదల చేస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు.అలాగే 20.52 కోట్లు కాస్మెటిక్ చార్జీలు బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద అర్హులైన ఆసక్తి కల విద్యార్థులు విదేశాలలో చదువుకోవడానికి,ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద ఉన్నత చదువులు చదువుకోవడానికి బీసీ విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. చేనేత వృత్తిదారులు ఇప్పటివరకు భరిస్తూ వచ్చిన జీఎస్టీని ఎత్తివేయడం వారి జీవితాల్లో వెలుగులు నింపడమేనని ఆయన అన్నారు.మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసేలా గత ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన 217 జీవోను రద్దుచేసి చంద్రబాబు నాయుడు వారికి ఎనలేని మేలు చేశారని తెలిపారు. దీంతోపాటుగా రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 15 వేలుగా ఉన్న వేతనాన్ని 25 వేలకు పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విశ్వనాథం, సత్యవతి, అశోక్, శ్రీరాములు, ఆముదాల తులసీదాస్, తంజావూరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటం బహూకరణ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో శేషమ నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడుకి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కి ఎన్టీఆర్ చిత్రపటాన్ని బహుకరించారు. స్పందించిన ఎమ్మెల్యే అన్నా క్యాంటీన్‌లో చిత్రపటాన్ని ఉంచాలని అక్కడి సిబ్బందికి ఆదేశించారు. తరువాత మీలాంటి సీనియర్ నాయకులు పార్టీకి పట్టు కొమ్మలాంటి వారు అని కొనియాడారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్నా క్యాంటీన్ ను బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం తరువాత వారి తనయులు బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే తిరిగి ప్రారంభించడం శుభదాయకమని, పది మందికి సేవ చేసే భాగ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట బాలాజీ రెడ్డి ,మిన్నల్ రవి, వజ్రం కిషోర్, జనసేన నాయకులు కొట్టే సాయి, కాసరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 500 మందితో ప్రత్యేక ఆకర్షణగా ఎన్టీఆర్ దేవర ఆర్ట్



**కుప్పం,మేజర్ న్యూస్:** ఈ నెల 27వ తేదీన నందమూరి యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆర్ట్ ను నిర్మించారు.ఈ ఆర్ట్ నువినూత్న రీతిలో 500 మంది విద్యార్థులతో ప్రత్యేక ఆర్ట్ ను వేసారు.ఇది కాస్త నందమూరి అభిమానులకు శుక్రవారం సోషియల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ట్విట్టర్ లో సైతం ఈ ఆర్ట్ మంచి వైరల్ కావడంతో దేవర మూవీ టీమ్" గ్రేట్ జాబ్ బాయ్స్" అని కూడా స్పందించింది.దీంతో ఎన్టీఆర్ అభిమానుల సంతోషానికి హద్దులు లేవు...దేవర టీమ్ రెస్పాన్స్ కావడం పట్ల అభిమానులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివ రాయల్, సంపత్ నాయుడు, పూరీ ఆర్ట్స్ పురుషోత్తం,చిన్నా (అభిలాష్), (బేబి) బాలయ్య,లోకేష్, మణికంత, రాజు, చంద్రశేఖర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**ఓజిలి, మేజర్ న్యూస్:** విద్యార్థులు అటు చదువులో ఇటు క్రీడల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందనివిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ఎంపీడీవో రజనీకాంత్ అన్నారు. శుక్రవారం ఓజిలి మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలను ఎంపీడీవో రజనీకాంత్, ఎంఈఓ శైలజా,ఎంఈఓ 2.చంద్రశేఖర్, ఈవోపీఆర్డి మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల చేతుల మీదుగా క్రీడ పోటీలను ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరేసి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. -ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడలతో మానసిక ఒత్తిడికి దూరం కావచ్చునని తెలిపారు. ఎంఈఓ శైలజా, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడ పోటీలో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. అటు విద్యల రాణిస్తూ ఇటు క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రన్నించాలని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హరిబాబు అన్నారు. విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామ పేరు జాతీయ స్థాయిలో తీసుకువచ్చి తల్లితండ్రులు గర్వించేలా చేయాలి విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎంజీ రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి జిల్లాల పర్యటన నిమ్మితం గురువారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్. వీరికి రేణిగుంట టిడిపి నాయకులు, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వీరితో పాటుగా శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, టీడిపి నాయకులు, డాలర్ దివాకర్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రోడ్డు మార్గన చిత్తురు బయలుదేరారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## కూటమి సుపరిపాలనపై ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ



**తడ, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం కూటమి పార్టీ 100 రోజుల సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తడ మండలం గ్రద్ద గుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళి రెడ్డి వందరోజుల సుపరిపాలన గురించి, ప్రజా ప్రభుత్వం గురించి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పనితీరు గురించి వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్న పనులు గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళారు. మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకున్నది కూటమి ప్రభుత్వం అని అవ్వ తాతలకు పింఛన్ రూ .4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తూ అన్న క్యాంటీన్ ద్వారా లక్షల మందికి ఐదు రూపాయలతో ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వం అని నిరుద్యోగ యువత భవిష్యత్తుపై తొలి సంతకం మెగా డీఎస్సీ మరియు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతూ ప్రజల ఆస్తులకు భద్రతకు భరోసా కల్పించిన ముఖ్య నేత మన ముఖ్యమంత్రి అని, త్వరలోనే మహిళలకు సంవత్సరానికి మూడు గ్లాసు సిలిండర్లు పంపిణీ అదేవిధంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు అని ప్రజలకు వివరించారు. అంతేకాకుండా తడ మండలం ప్రజల అందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో రాహుకాలం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## అర్థాంతరంగా నిలచిన ఓం శక్తి ఆలయంది!

**- దాతల సహకారం కోసం ఎదురుచూపు**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డం వారిపల్లి రోడ్డులో వెలసిన ఓం శక్తి అమ్మవారి ఆలయ నిర్మాణం కుంటుబడింది. ఆలయ నిర్మాణానికి ఎందరో దాతలు ముందుకు వచ్చారు. ఐతే ప్రస్తుతం లింటర్ లెవల్‌లో ఉంది. ఒక్కొక్కరే దాతలు ముందుకు వచ్చి ఒక్కొక్క కార్యక్రమం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాతలు సహాకారంతో ఆలయం నిర్మిస్తున్నామని,ఇంకనూ దాతలు ముందుకు వచ్చి సహాయసహకారాలు అందివ్వాలని నిర్వాహకురాలు ఓంశక్తి గురుశక్తి పప్పు సావిత్రమ్మ తెలిపారు.

## పలమనేరు ఎంపీడీవోగా ఖాదర్ బాషా



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు ఎంపీడీవోగా ఖాదర్ బాషా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన కుప్పం ఎంపీడీవోగా పనిచేశారు. బదిలీపై ఆయన పలమనేరుకు రావడం జరిగింది. గతంలో పలమనేరు ఇన్చార్జ్ ఎంపీడీవోగా రాజేష్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ బాధ్యతలను నూతన ఎంపీడీవో ఖాదర్ భాషకు అప్పగించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## తిరుమల క్షేత్రాన్ని రాజకీయం చేయకండి... మద్యాన్ని తిరుపతి నుండి తరలించండి




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రాన్ని రాజకీయ క్షేత్రంగా మార్చవద్దని, అలాగే తిరుపతిలో మద్యాన్ని ఏరులై పారకుండా తిరుపతి నుండి దూరంగా తరలించాలని గత ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు మహమ్మద్ గౌస్, ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ఆవుల కాంతారావు, గోపి ప్రసాద్, శరవణ, జయ కుమార్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మీడియాతో మాట్లాడారు. మహమ్మద్ గౌస్ బాషా మాట్లాడుతూ సాక్షాత్ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో తయారవుతున్న లడ్డూ ప్రసాదంలో ఆవు, చేపల కొవ్వుతో తయారైన నూనెను ఉపయోగిస్తున్నారని చెప్పడం బాధాకరమన్నారు. దీనివలన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీవారి పేరు ప్రఖ్యాతలు తగ్గే ప్రమాదం ఉందని అంతేకాకుండా శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అలాంటి వ్యాఖ్యలను మాట్లాడవద్దని సూచించారు. అంతేకాకుండా తిరుపతి చుట్టుపక్కల మద్యం ఏరులై పారుతోందని, పాఠశాలలు కళాశాలలు ఉన్నచోట మద్యం షాపులను ఎత్తివేయాలని చెప్పారు. దినదిన అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ సిటీలో తిరుపతి నుండి మద్యాన్ని ఎత్తివేసి రూరల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఊటుకూరు సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతిలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మడం ద్వారా మందు బాబుల ఆగడాలను అరికట్టలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ప్రజలు నివాసం ఉన్న ఇండ్ల పక్కనే మద్యం షాపులను ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలు విద్యార్థిని విద్యార్థులు మహిళలు యువత తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మద్యం విషయంలో గత ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అన్నిట్లోనూ కల్తీలు ఎక్కువ అయ్యాయని బాధపడ్డారు. వీటిని అన్నిటిని అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అనంతరం గోపి ప్రసాద్ మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ అమ్మడం ద్వారా మందుబాబుల ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుందన్నారు. మద్యం షాపులు ఉన్న ఇండ్ల వద్ద ప్రతిరోజు గొడవలు జరుగుతున్నాయని తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని బాధపడ్డారు. ఎక్కడైతే మద్యం షాపులు ఉన్నాయో అక్కడే మందు బాబులకు టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. మొత్తం మీద తిరుపతి నగరాన్ని కల్తీ లేని నగరంగా తీర్చిదిద్దాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అన్న క్యాంటీన్ పేదలకు వరం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** అన్న క్యాంటీన్లు ఏర్పాటు పేదలకు ఒక వరమని, ధరలు పెరిగినా సీఎం చంద్రబాబునాయుడు రూ.5కే మళ్లీ ప్రారంభించారని తేదేపా సీనియర్ నాయకులు ఓజిలి వెంకటయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుబట్టి రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి అభివృద్ధిపై ముందుకెళ్లడం సంతోషకరమన్నారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి సీఎం నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ తోని సాధ్యమని ఆయన అన్నారు. నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని ఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి



పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ప్రజలు మెచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు 100రోజులు ఉందని కొనియాడారు.

## జనం మెచ్చిన నేత మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**- గ్రామ కమిటీ అధ్యక్షులు మైలం జయ చంద్ర రెడ్డి**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజా సేవకుడు, జనం మెచ్చిన నాయకుడు నిత్యం జనం గురించి ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి పరితపించే నాయకుడు, నమ్మిన ప్రజల కోసం పరిమితులు లేకుండా పని చేసే మంచి మనసున్న మహారాజు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అని ప్రజా సమస్యలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందించే విషయంలో మంచి పట్టు, అపార రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎంపీ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సారాధ్యంలో ఓజిలి మండల అభివృద్ధి పథంలో నడిపిస్తా రని ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మైలం జయచంద్ర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదనిఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. నిరుపేదలు, నిర్భాగ్యులు, ఆకలితో అలమటించే వారికి అన్న క్యాంటీన్‌లు ఓ వరమని నిరుపేదల పాలిట అన్న క్యాంటీన ఓ వరమని, రూ.5కే కడుపునిండా అన్నం పెట్టే ఆలోచన చంద్రబాబు నాయుడుకు రావడం, దానిని రాష్ట్ర వ్యాప్తంగా ఆచరించడం అది టీడీపీకే సాధ్యమని ఆయన అన్నారు. ఈ ఏడాది జూన్ 12న సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు నేటితో 100 రోజుల పాలన పూర్తిచేసుకుంటున్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా, ఏపీకి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ఆయన గట్టి ప్రయత్నమే చేశారు. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పు భారం ఉన్నా, ప్రజల అవసరాలు తీర్చే విషయంలో ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. వంద రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి తనకున్న పరిపాలనా అనుభవం ఏ పాటిదో చాటారు అని ఆయన కొనియాడారు.

# ఇంటింటికి వందరోజుల కూటమి విజయాలు

**నేటి నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' ప్రచార కార్యక్రమం**




**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలపై ఈ నెల 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో గ్రామ, వార్డు స్థాయిలో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రభుత్వం అమలు చేసిన ముఖ్యమైన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ జారీ చేశారు.



ఇందులో భాగంగా గ్రామ/వార్డు సచివాల యాలు, ఇతరశాఖల ప్రభుత్వ సిబ్బంది తమ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజా హిత నిర్ణయాల గురించి వివరిస్తారు. ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు ఈ ఏడు రోజులూ రోజుకో గ్రామం సందర్శించడం జరుగుతుందని తెలిపారు. వారికి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎంపిక చేసిన గ్రామంలో, వార్డులలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పాలన గురించి వివరించనున్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, కుప్పం మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, కౌన్సిలర్లు క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ స్థానిక నాయకులు, బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.12లక్షల విలువైన రేషన్ బియ్యం పట్టివేత

**పిడిఎఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ కె.కొండప్ప నాయుడు**

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు రేషన్ బియ్యం వాహనాలను, ఇద్దరు డ్రైవర్లను తడ ఎస్సై కే.కొండప్ప నాయుడు అదుపులోకి తీసుకున్నారు. అందిన సమాచారం మేరకు అక్కంపేట వద్ద ఉన్న లేఔట్ నుండి సూళ్లూరుపేట వైపు రేషన్ బియ్యం తరలిస్తున్నారు అన్న సమాచారంతో తడ ఎస్ఐ కొండప్ప నాయుడు తన సిబ్బందితో కాపు కాసి వాహనాలను తలికి చేస్తుండగా రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న




401950 కిలోల రేషన్ బియ్యంని గమనించి లారీలను ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు వాటి విలువ సుమారు రూ.12లక్షల 58వేల 500లు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ గోడౌన్‌కు తరలించి డిటి ఓబయ్యకు అప్పగించారు. ఈ రెండు లారీలు తూర్పుగోదావరి చెందిన వెంకటరెడ్డివిగా గుర్తించారు. లారీ డ్రైవర్‌లు దుర్గారావు, చంద్రశేఖర రావులను విచారించగా ఈ రేషన్ బియ్యం సూళ్లూరుపేటకు చెందిన ప్రసాదు, మణికంఠ అనే ఇద్దరు వ్యక్తులవని తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు డ్రైవర్లపై మరియు ఓనర్ లారీ ఓనర్, రేషన్ బియ్యం కలిగిన ఇద్దరు వ్యక్తులపై పిడిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.కొండప్ప నాయుడు తెలిపారు.

# ఉత్తమనెల్లూరులో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**కోట/వాకాడు, మేజర్‌న్యూస్:** కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామంలో శుక్రవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024 జూన్ 12న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైంద న్నారు. రాష్ట్ర ఖజానాను గత ముఖ్యమంత్రి



వైయస్.జగన్ దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు. మొదటి వందరోజుల్లో గత ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదన్నారు. మళ్లీ అదే ప్రభుత్వం వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదన్నారు. పింఛన్ రూ.3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగు తున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగింది. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్‌ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి అన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి. గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు. నియోజకవర్గంలో కూడా ముఖ్యమంత్రి సహకారంతో 100 రోజులలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రూ.65లక్షలతో మునిసిపాలిటీ నందు సిల్టింగ్ పనులు చేయించామని, గత ప్రభుత్వం మునిసిపాలిటీని పట్టించుకున్న పాపానికి పోలేదని, రూ.74లక్షలతో చిల్లకూరు మండలం పారిచర్లపాలెం గ్రామం నుండి ఉడతావారిపాలెం గ్రామం వరకు సుమారుగా 8కి.మీ వరకు గతుకుల మయంగా ఉన్న ఆర్అండ్‌బి రోడ్ మరమ్మత్తులు చేపట్టామన్నారు. గూడూరు పట్టణంలో వాటర్ వర్క్స్ చేపట్టి తాగునీటి సమస్య లేకుండా చేశాం. ఈ కార్యక్రమంలో కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దసరదరామిరెడ్డి, షేక్ జలీల్ బాషా, ఈశ్వరవాక శివకోటారెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి కోటారెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, రాధాకృష్ణా రెడ్డి, తీగల సురేష్ బాబు, దారా సురేష్, కోకొల్లు మధు యాదవ్,కందలి బాలకృష్ణ యాదవ్, పొక్కాలి బాలాజీ శెట్టి, సుధాకర్ శెట్టి, జంగిట వెంకట కృష్ణయ్య యాదవ్, రవీంద్ర రెడ్డి, చెంగల్‌రావు, తిరుమూరు మురళీ, అనూక్, దిలీప్, నౌషాద్ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.




# యువగళం జ్ఞాపకాలను నెమరువేసుకున్న యువనేత లోకేష్

**మురుగన్ టీ స్టాల్‌లో చాయ్ తాగి నాటి స్మృతులను నెమరు వేసుకున్న మంత్రి లోకేష్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజకీయాల్లో సంచలన ఘట్టాలను నమోదు చేసిన చారిత్రాత్మక యువగళం నాటి అనుభవాలను యువనేత నారా లోకేష్ మర్చిపోలేదు. మంత్రిగా చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన లోకేష్ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బంగారుపాళ్యం పర్యటన ముగించుకొని తిరిగి రేణిగుంట ఎయిర్ పోర్టుకు వెళుతున్నప్పుడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. యువగళం పాదయాత్ర సాగే సమయంలో గాదంకి టోల్‌గేట్ వద్దకు చేరుకున్నప్పుడు లోకేష్ అక్కడ ఆగి టీ తాగారు. శుక్రవారం కాన్వాయ్ గాదంకి టోల్గేట్ వద్దకు చేరుకున్నప్పుడు ఈ విషయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంత్రి లోకేష్‌కు గుర్తుచేశారు. వెంటనే కాన్వాయ్‌ని ఆపిన మంత్రి లోకేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్‌కు చెందిన మురుగన్ టీ స్టాల్‌లోకి వెళ్లారు. కార్యకర్తలతో కలిసి చాయ్ తాగి యువగళం నాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. బిజీ షెడ్యూల్లో సైతం దాదాపు అర్థగంట పాటు కార్యకర్తల కోసం కేటాయించడంతో వారు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి పూతల పట్టు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, డాక్టర్ మురళీ మోహన్, చంద్రగిరి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

గూడూరు నియోజకవర్గం :
1. కోట

వెంకటగిరి నియోజకవర్గం :
1. డక్కిలి, 2.బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

చంద్రగిరి నియోజకవర్గం :
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లితండ్రుల సహకారం అవసరం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద విద్యార్థుల పటనా విధానాన్ని ప్రతిరోజు పరిశీలన చేయవలెనని స్థానిక ఆర్కే ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి స్వరూప తెలిపారు. శుక్రవారం ఉదయం కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆమె ప్రసంగించారు విద్యార్థుల హాజరు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్లు కళాశాలకు తీసుకురాకుండా తల్లిదండ్రులు కట్టడి చేయవలెనని ఆమె కోరారు. ఉపన్యాసకులు విద్యార్థుల హాజరు మొదటి రెండవ యూనిట్ టెస్ట్ ఫలితాలపై తల్లిదండ్రులకు వివరించారు. ఈ విధమైన ఆత్మీయ సమావేశం నిర్వహణ పట్ల పలువురు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు లెక్చరర్ లు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ పథకంలో సామూహిక తనిఖీలపై సమావేశం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. పనులకు సంబంధించి శనివారం ఉదయం 10 గంటలకు సామూహిక తనిఖీలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది కూలీలు సచివాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ అండర్ 19 పోటీలకు శ్రీకాళహస్తి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు విజయవాడ శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ కృష్ణాజిల్లా విజయవాడలో తమ పాఠశాల నుంచి 8మంది విద్యార్థులను పిడి శ్రీనివాసులు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి..



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** భారతీయ సనాతన సంప్రదాయంలో గోమాత అత్యంత భూమికను పోషిస్తుందని, కనుక గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, అలాగే వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గోవును జాతీయ జంతువుగా ప్రకటించి, గోవధ ను నిషేధించాలని బిజెపి పార్టీ యువ నాయకులు వెంకటాద్రి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా తిరుపతికి విచ్చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల కేంద్రంలోని ఆర్ కె ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న భౌతికశాస్త్రం బోధించడానికి అతిథి అధ్యాపకుల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి స్వరూప తెలిపారు భౌతిక శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసి 50 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు ఈనెల 31 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు అక్టోబర్ రెండో తారీఖున సోమవారం నేరుగా తన ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు

**చౌడేపల్లి. మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీవాసవి, శ్రీలలిత మహిళా మండలి ఆధ్వర్యంలో బజారు వీధిలో గల కన్యకాపరమేశ్వరి ఆలయం నందు వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. శనివారం ఉదయం 6 గంటలకు షుగర్ టెస్టు చేయబడును. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఇక్కులూరి రూపేష్, డాక్టర్ బి.మౌనీశ్వరీ హాజరవుతారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తాం...

**- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 85 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్.చత్రప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం తిరుపతి జిల్లా వైదారిక కేంద్రం నందు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్.చత్ర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రదర్శించడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్, పీజీ కౌన్సిలింగ్ లో గతంలో 30% మార్కులు వేసే విధంగా ఉండేదని, జీవో నెంబర్ 85 తో 15 శాతానికి పరిమితమవుతున్నదని వివరించారు. వెంటనే ఈ జీవోను రద్దుచేసి గతంలో లాగానే పీజీ కౌన్సిలింగ్ చేపట్టాలని కోరారు. అలాగే ఆరేండ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి డిప్యూటీ సివిల్ సర్జనులుగా, 12 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి సివిల్ సర్జనులుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం కల్పించేందుకు 104 సర్వీస్ ద్వారా వైద్యం అందించడం జరుగుతుందని అక్కడ పనిచేసేటువంటి వైద్యులకు అలవెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్చలు పేరుతో కాలయాపన చేయకుండా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము శాంతియుతంగా ఆందోళన చేస్తూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సివిఎస్‌ఆర్ఎమ్ఓ. డాక్టర్ హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. కృష్ణ చైతన్య, కోశాధికారి. డాక్టర్ వికాస్, సభ్యులు డాక్టర్ .కళ్యాణ్ రెడ్డి, డాక్టర్ పవిత్ర, డాక్టర్ లి నా కుమారి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్. తేజస్విని. వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్ శ్రీహరికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్లు యొక్క డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు తాను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఎన్డీఏ వంద రోజులు పాలనపై కార్యక్రమం

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధి గాంధీ విగ్రహం వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరవ్వాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏపీ ట్రాన్స్కో సిబ్బంది ఓవరాక్షన్... మామిడి చెట్లు నరికివేత

**- మహిళా రైతు ఆవేదనను లెక్కచేయని విద్యుత్ శాఖ సిబ్బంది**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలం తిమ్మరాజు పల్లిలో మామిడి చెట్లను ఏపీ ట్రాన్స్కో సిబ్బంది ఓవరాక్షన్‌తో నరికివేసినట్లు ఓ మహిళ రైతు నూతలపాటి జ్యోతి ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి ఎస్ ఈ సురేందర్ నాయుడుకి ఫిర్యాదు చేశారు. విలేకరుల సమావేశంలో మహిళా రైతు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.తిమ్మరాజు పల్లి లో తమకు ఉన్న రెండు



ఎకరాల పొలంలో మామిడి చెట్లు ఉన్నాయని సదరు మామిడి చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది ఇన్స్పెక్టర్ త్రివిక్రమ రావు రాయలచెరువు సబ్ ఇంజనీర్ మరియు ఇన్చార్జి ఏఈ రామ్మూర్తి ఆదేశాల మేరకు సిబ్బందిని తీసుకొని వచ్చి తమకు తెలియకనే నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఈ ఇంచార్జ్ రామ్మూర్తికి విషయం తెలిపినా ఎలాంటి న్యాయం చేయలేదని తెలియజేశారు. తమ మామిడి చెట్లు విద్యుత్ లైన్ లకు దూరంగా ఉండినా తమ అనుమతి లేకనే నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని రైతులుగా తాము ఎంతో నష్టపోతున్నామని వివరించారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకుని వెళ్లామని,మహిళా రైతుకు తగిన న్యాయం చేయమని ఎమ్మెల్యే ఆయన ఆదేశించిన విద్యుత్ శాఖను ఆదేశించినట్లు చెప్పారు.తమ మామిడి చెట్లు నరికివేత పైన న్యాయం చేయకపోతే తాము చట్టపరంగా ప్రైవేటు కేసు ఫైల్ చేయడానికి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా అధికారులు తమకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరని లేదంటే చట్టపరంగా తాము ప్రైవేట్ కేసు వేయనున్నట్లు చెప్పారు.

# అట్టహాసంగా మండల స్థాయి క్రీడా పోటీలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పెళ్లకూరు ఉన్నత పాఠశాల నందు అట్టహాసంగా మండల స్థాయి క్రీడ పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. ఎస్జీఎఫ్ క్రీడల్లో కోకో,కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్,యోగా,అథ్లెటిక్స్ పోటీలలో పాల్గనేందుకు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల ఆవరణలో పలు మొక్కలు నాటారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని వారు తనిఖీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మండల విద్యాశాఖ అధికారులు మించల శంకరయ్య,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే సురేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, ఉదయ్ నాయుడు ,పాలచూరు నరేంద్ర యాదవ్, మారా బత్తిన గురవయ్య, కెవి నాయుడు,మేకపిల్ల రవి, మెరుం చంద్ర తదితరులు పాల్గొన్నారు.





## అక్కినేనికి రంగస్థలి ఘన నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు చలనచిత్ర సీమలో నవల నాయకునిగా తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం సాధించిన హీరో అక్కినేని నాగేశ్వరరావు అని, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి చెప్పారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘనంగా అక్కినేని నాగేశ్వరరావు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కినేని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, చారిత్రక జానపద భక్తిరస కుటుంబ కథా పరమైన చిత్రాల్లో విభిన్న పాత్రల్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్న నటుడు అక్కినేని నాగేశ్వరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి సభ్యులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పనిభూషణ్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, మురళి, విద్వాన్, పస్ప పద్మనాభం, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, గురునాథంనాయుడు పాల్గొన్నారు.

## పేటలో రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

నాయుడుపేట, మేజర్ న్యూస్: మెగా ఉచిత మెడికల్ క్యాంపు, కిమ్స్ హాస్పిటల్, విజేత కంటి హాస్పిటల్, వాయుగుండ్ల ఖాజాశెట్టి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నాయుడుపేటలో ఉచిత వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం అగును. కావున నాయుడుపేట, చుట్టూ ప్రక్కల ప్రజలకు,నాయకులకు, అధికారులకు, సోదరీ సోదరీమణులకు, స్నేహితులకు తెలియజేయడమైనది. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన తెలుగునాడు విద్యార్థి మురళి



**పలమనేరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బంగారు పాల్యం కు విచ్చేసిన సందర్భంగా తెలుగు నాడు విద్యార్థి సమైక్య నియోజకవర్గ అధ్యక్షులు మురళి ఆయనను కలవడం జరిగింది. విద్యార్థుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు ఆవిష్కరణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** యువగళం పాదయాత్రలో 100కిమీ పూర్తి చేసుకున్న సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు బంగారుపాళ్యం మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి లోకేష్ బాబు ప్రారంభించారు. అనంతరం కోటూరు వద్ద జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి పలమనేరు శాసనసభ్యులుఎన్. అమరనాథ రెడ్డి చేసిన సేవలను కృషిని లోకేష్ బాబు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను సైతం ఆయన నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు,చంద్రగిరి ఎమ్మెల్యేలు పులివర్తి నాని,పూతలపట్టు మురళీమోహన్, నగిరి భాను ప్రకాష్, పీలేరు కిషోర్ కుమార్ రెడ్డి లతో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు చేతులు మీదుగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 28న శనివారం ఎస్వీ యూనివర్సిటీ సెనెక్ట్ హాల్లో భగత్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించేం దుకు ఏపీ స్టూడెంట్ జేఏసీ పిలుపునిచ్చింది. ఎస్వీ యూ క్యాంపస్ అధ్యక్షులు మల్చి ఉపేంద్ర ఆధ్వర్యంలో రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని యూనివర్సిటీ అధ్యక్షులు మల్చి ఉపేంద్ర జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యు ఏపీ స్టూడెంట్ జేఏసీ ప్రధాన కార్యదర్శి మణికంఠ, కమిటి జేఏసి నాయకులు శ్రీను, వెంకటేష్, నవీన్, సుబ్బారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

# దళితులపై అగ్రవర్ణాల దాడులను ఖండించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దళితులుపై పాసవికంగా దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ డిమాండ్ చేయడం జరిగింది. శుక్రవారం అరుంధతి వాడపై పెతంబర్ల దాడిని ఖండిస్తూ శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజూరు పాలెంకు చెందిన దళిత యువకుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి ప్రేమించుకున్నారని వీరి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో నెల రోజుల కిందట ఇంటి నుండి పారిపోయి గుడిలో పెళ్లి చేసుకున్నారని దీన్ని జీర్ణించుకోలేని యువతి తల్లిదండ్రులు బంధువులు కేవిబి పురం పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడు పై కిడ్నాప్ కేసు పెట్టి తమ కుమార్తెను అప్పగించాలంటూ యువకుడి బంధువులపై దౌర్జన్యం చేసి దాడికి పాల్పడ్డారు అన్నారు అలాగే ఇళ్లల్లో ఉన్న మహిళలను బయటికి లాక్కొచ్చి కర్రలతో దాడికి పాల్పడ్డారని ఈ దాడిలో జ్యోతి సుజాత బుజ్జమ్మ చిన్నమ్మ వెంకటమ్మ బత్తయ్యలు తీవ్రంగా గాయపడ్డారు అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాలు ఎవరైతే ఉన్నారో వారందరికీ కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.

# వంకపెట్టలేని వంద రోజుల పాలన : సంచి కృష్ణయ్య

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన వంక పెట్టలేని 100 రోజుల పాలన అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ నందు కొత్తూరు గిరిజన కాలనీలో మండల అధ్యక్షులు సంచికిష్టయ్య ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ 100 రోజులలో జరిగిన పాలనను కరపత్రాల రూపంలో ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో మాట నిలబెట్టుకున్న నిజాయితీ గల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వారన్నారు. పింఛన్లను ఏకధాటిగా పెంచి పింఛన్దారులకు నెల పెట్టిన ఒకటవ తేదీ 4000 రూపాయలు పింఛను అందచేస్తున్నారని వారు కొనియాడారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. ప్రతినెలా ఒకటో తారీఖనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారన్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు కొన్ని వేల కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు చెల్లించి రాష్ట్రములో ఉన్న అన్నదాతలను ఆదుకున్నారన్నారు. పేద ప్రజల కోసం గత వైసిపి ప్రభుత్వం లో మూతపడ్డ అన్నా క్యాంటీన్లను నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేవలం 5 రూపాయలకే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయ వాడ నగరం భారీ వరదలతో విల విల లాడుతున్నప్పుడు పది రోజుల పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్న ముఖ్యమంత్రి సీఎం నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే సురేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, ఉదయ్ నాయుడు ,పాలచూరు నరేంద్ర యాదవ్, మారా బత్తిన గురవయ్య, కెవి నాయుడు,మేకపిల్ల రవి, మెరుం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో ప్రతిభతో రాణించాలి



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండల పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభతో క్రీడల్లో ప్రతిభను కనబరిచి విజేతలుగా రాణించాలని ఎంపీడీవో మనోహర్ గౌడ్ కోరారు. శుక్రవారం వాకాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రౌండ్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీడీవో మాట్లాడుతూ చదువుతోపాటు ముఖ్యమైంది. ఆటలు అని అన్నారు, ఈ గేమ్స్ ద్వారా విద్యార్థులు, విద్యార్థులు మానసికంగా, ఉల్లాసంగా, శారీరకంగా, ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఎం ఈ ఓ నసీం అలి మాట్లాడుతూ ప్రభుత్వం అంతా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గేమ్స్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మండల స్థాయిలో విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఎంపికైన వారిని డివిజన్ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో జరిగే క్రీడల్లో అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. ఈ క్రీడల్లో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామానుజ చార్యులు, ప్రధానోపాధ్యాయులు పి. ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం కల్పించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం బిజెపికి కేటాయించిన 10 శాతం నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణగౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ బీసీలలో రాజకీయంగా, ఆర్థికంగా కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని, దేశంలో రాష్ట్రంలో బీసీల జనాభా 70 శాతం మంది ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బిజెపికి కేటాయించిన నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం కేటాయించి, అలాగే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఓటమి అధినాయకుల దృష్టికి తీసుకెళ్లి బీసీల నామినేటెడ్ పదవుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పాతపేటలోని ముని నారాయణ శెట్టి వీధిలో ఏర్పాటుచేసిన వినాయకస్వామిని పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు 15వ వార్డు కౌన్సిలర్ బిఆర్‌సి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆయనకు శాలువా కప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌సి. కుమార్, శ్రీనలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కుంకుమ పూజ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవటగుంట గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి ధర్మ ప్రచార పరిషత్ వారిచే ఆలయంలో మూడు రోజులపాటు వచన కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగవ రోజు శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం జరగడంతో మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి కుంకుమ పూజకు హాజరైన మహిళలకు ఆలయం తరపున మర్యాదలు చేశారు.



## తిరుమల ప్రతిష్టను మంటగలిపిన వైసీపీ ప్రభుత్వం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాన్ని జంతు కొవ్వుతో,చేప నూనేతో కల్తీ చేసి కోట్లమంది హిందువులు మనోభావాలతో ఆడుకోవం క్షమించరాని నేరం. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ హేయమైన చర్యని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ తీవ్రంగా ఖండించారు. అంజూరు చక్రధర్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో దేవాలయాల్లో విగ్రహాలను, రథాలను కూల్చడం. కూల్చిన వారిపై చర్యలు తీసుకోకపోవడం, తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం చేయడం, ఇలా హిందువులు మనోభావాలను, విశ్వాసాలను చాలా దెబ్బతీసింది వైసీపీ ప్రభుత్వం ఇది హిందువులు నమ్మకాలపై, హైందవ ధర్మంపై దాడి కాదా? సనాతన ధర్మంపై జరుగుతున్న దాడిని అందరూ ముక్త కంఠంతో ఖండించాలి అని కోరారు.

## ప్రతి సోమవారం రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని రెవెన్యూ సమస్యలపై ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెదురుకుప్పం తహసిల్దారు రమేష్ బాబు తెలిపారు. సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కార మార్గాలను అన్వేషించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు దీని గమనించి కార్యాలయంనకు రావాలని కోరారు.



## బీజేపీకి కార్యకర్తలే బలం : మంత్రి

### బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కుల మతాల భేదాలకు తావు లేకుండా అన్ని మతాలను కలుపుకుంటూ దేశ అభివృద్ధి లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, ఏ పార్టీకైనా కార్యకర్తలే బలమని, బిజెపి కార్యకర్తలతో నడిచే పార్టీ అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై సభ్యత్వ నమోదు రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభ్యత్వ నమోదు టోల్ ఫ్రీ నెంబర్ 88002024కు దయల్ చేసి సభ్యత్వ నమోదు ఇప్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని కులాలు ప్రాంతాలను కలుపుకుంటూ దేశ సమైక్యత దేశ అభివృద్ధి లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని తెలిపారు. 18 కోట్ల మంది సభ్యులు కలిగిన అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని, ఈసారి కూడా అదే స్థాయిలో సభ్యత్వాన్ని నమోదు చేసేందుకు సెప్టెంబర్ 25 వరకు మొదటి దఫా, అక్టోబర్ 1 నుంచి 15 వరకు రెండవ దఫా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రస్థానాన్ని కొనసాగిస్తూ బలమైన బిజెపి బలమైన భారత్ అనే నినాదంతో సభ్యత్వ నమోదు ప్రక్రియను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి డాక్టర్ నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, అజయ్ కుమార్, డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు, పొన్నగంటి భాస్కర్, జల్లి మధుసూదన్, తేజ, నవీన్, పార్ధు, జీవన్ పాల్గొన్నారు.



## ఎస్వీయూ అభివృద్ధి పాలకమండలి ఆమోదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాల యంలోని పలు అభివృద్ధి పనులకు పాలకమండలి ఆమోదం తెలిపినట్లు ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశ్వ విద్యాలయాల ఉపకులపతులు మూకుమ్మడి రాజీనామాల అనంతరం ఇంచార్జ్ ఉపకులపతుల నియామకం తర్వాత గత పాలకమండలి సభ్యులతో మొదటిసారిగా పాలకమండలి సమావేశాన్ని ఎస్వియు పరిపాలన భవనంలోని వీసీ చాంబర్లో శుక్రవారం నిర్వహించారు. అభివృద్ధి అంశాల ప్రధాన అజెండాగా సాగిన పాలకమండలిలో అవసాన దశలో ఉన్నటు వంటి పలు బిల్డింగ్ నిర్మాణాలకు, నూతన బిల్డింగ్ నిర్మాణాలకు నిధులను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉపకులపతి కార్యాలయంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు వ్యవహరించారు. ఎస్వీయూలోని మైక్రో బయాలజీ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 1.02 కోట్లు నిధులకు ఏకగ్రీవ ఆమోద లభించింది. ఎస్వీయూలోని ఫార్మసీ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 2.8 కోట్ల రూపాయలకు పాలకమండలి ఆమోదం లభించింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్) విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడానికి పాలకమండల ఆమోద లభించింది. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న క్యాంపస్ పాఠశాలలో విద్యార్థుల సౌచాలయంకు (టాయిలెట్స్) కోసం రూ. 76.80లక్షల నిధులు ఇవ్వడానికి పాలకమండలి ఆమోదం లభించింది. ఎస్వీయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లోని నాలుగు అంతస్తుల టాయిలెట్ల కోసం 85 లక్షల రూపాయల మంజూరుకు పాలకమండలి ఆమోదం ఇచ్చింది. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ విభాగాలలో ప్రమోషన్ల కొరకు పాలకమండలి ఆమోదం ఇచ్చింది. ఎస్వీయూ దూరవిద్య విభాగంలో స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన ప్రింటింగ్ పెండింగ్ బిల్లులకు పాలకమండలి ఆమోదం లభించింది. ఎస్వీయూకు అనుబంధంగా ఉన్న మూడు టిటిడి అనుబంధ కళాశాలలకు, నగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, చిత్తూరులోని పివికెఎన్ కళాశాలకు అటానమస్ సౌకర్యం కల్పించడానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. ఎస్వీయూ దూరవిద్య విభాగం పేరును ఇకనుంచి 'సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ లెర్నింగ్‌గా మార్చబడింది. దూరవిద్యలో చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆన్లైన్ ద్వారా అందజేసేట్లు నిర్ణయించారు. ఈ సమావేశానికి ఉన్నత విద్యామండలి ఇంచార్జ్ ఛైర్మన్ ఆచార్య కె.రామ్మోహన్ రావు, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు, పాలకమండలి సభ్యులైన ఆచార్య సుగుణమ్మ, ఆచార్య పద్మనాభం, ఆచార్య కోలా మంజుల, డాక్టర్ మొహిద్దిన్ బాష, నారాయణ బాబు హాజరయ్యారు. ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, ఆచార్య సుమకిరణ్, ప్రభుత్వ ఆర్థిక శాఖ విభాగం నుండి డిప్యూటీ సెక్రటరీ ఆది నారాయణ ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.



## కల్తీ నెయ్యి కారకులను ఉరి తీయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధన దాహంతో దోపిడీకి అలవాటు పడి, ప్రజా సంపదను దోచుకోవడానికి ధర్మ విరుద్ధంగా, అస్తవ్యస్త నిర్ణయాలతో టిటిడి వంటి ధార్మిక సంస్థలలో మరియు దేవాలయాలలో ప్రసాదాలు తయారు చేసేందుకు వినియోగించే నెయ్యి, పప్పు ధాన్యాలు, నూనె తదితర పదార్థాలను కల్తీ చేసి సరఫరా చేసిన దోషులను ఉరి తీయాలని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. తిరుమలలో భక్తులకు పంచిపెట్టే లడ్డూలకు అన్న ప్రసాదాలు తయారీకి అవసరమయ్యే నెయ్యిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన నందినీ బ్రాండ్ వాడేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నందినీ నెయ్యి వాడకాన్ని అర్థాంతరంగా ఎందుకు ఆపేయాల్సి వచ్చిందో తెలుసుకోవడానికి లోతైన విచారణ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. తిరుమలలో వివిధ ప్రసాదాలు తయారీకి టిటిడి నెలకు 42 వేల కిలోల నెయ్యి, 22 వేల 500 కిలోల జీడిపప్పు, 15 వేల కిలోల ఎండుద్రాక్ష, 6వేల కిలోల యాలకులు, శనగపిండి, చక్కెర తదితర పదార్థాలను సేకరిస్తున్నదని, వీటి నాణ్యతపై కూడా శాస్త్రీయంగా పరీక్షలు జరిపించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో గల టిటిడి, ఇతర ధార్మిక సంస్థలకు సరఫరా చేసిన నెయ్యి, పప్పు ధాన్యాలు, ఇతర వంట సరుకుల నాణ్యతపై అనుమానంతో పరీక్షలకు పంపగా, జూలై 17న గుజరాత్‌లోని సెంటర్-రన్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్‌లోని సెంటర్ ఆఫ్ ఎనాలిసిస్ అండ్ లెర్నింగ్ ఇన్ లైవ్‌స్టాక్ అండ్ ఫుడ్ ల్యాబ్ బుధవారం ఓ నివేదిక విడుదల చేసింది. ప్రసిద్ధ తిరుపతి లడ్డూలను తయారు చేయడానికి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వును కనుగొన్నట్లు తెలపడం స్వామి వారి భక్తుల హృదయాలను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు డా.యం.ఉమేష్‌రావు, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం ఏ బుజ్జి, వజ్రం కిషోర్, చంద్రశేఖర్, చింత గింజల సునీల్, భాస్కర్, శివ, మణి, కృష్ణమూర్తి, వంశీ పాల్గొన్నారు.



## వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి డిజిటల్ సేవలది కీలక పాత్ర

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సుస్థిరతను సాధించడానికి డిజిటల్ సేవలు నేటి ఆధునిక యుగంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నట్లు అనంతపురం జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు రవి అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో వారం రోజులపాటు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో వ్యవసాయ సుస్థిరతకు డిజిటల్ సేవలు ఎలక్ట్రానిక్స్ పరికరాల ఆవశ్యకతను తెలియజేయడానికి వారం రోజులపాటు విద్యార్థులకు చైతన్య కార్యక్రమం ప్రారంభించారు. రెండవ రోజైన శుక్రవారం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డిజిటల్ పరికరాలద్వారా వ్యవసాయం సులభతరం అవుతున్నట్లు తెలియజేశారు. సూక్ష్మ నీటి పారదల, వాతావరణ అనుకూలతను పెంపొందించడం, ఎలక్ట్రానిక్ పరికరాలతో అతి సులభంగా ఎరువులను వాడటం, మానవ రహిత వ్యవసాయ సాధనకు అడుగులు వేయటం వంటి వాటిని గురించి వివరించారు. ముఖ్య అతిథులను కాలువలు కత్తి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ డీన్ డాక్టర్ గిరిధర కృష్ణ,విభాగాధిపతి ఎమ్మెస్ సుజాత, కార్యక్రమ కన్వీనర్లు బివి సాయి త్రినాధ్, డాక్టర్ సురేష్ బాబు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.








## మహిళా వర్సిటీ స్వచ్ఛతా హీ సేవ క్యాంపియన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి.ఉమాదేవి ఆధ్వర్యంలో ఎస్వీ నగర్ పెరుమాళ్ పల్లి గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి ఉమాదేవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. అనంతరం గ్రామస్తుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలవల పరిశుభ్రత అంశాలను గురించి మాట్లాడారు. గ్రామంలో రోడ్లు, బస్సు షెల్టర్లు,స్పీడ్ బ్రేకర్ మరికొన్ని సదుపాయాలు అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ వంతు బాధ్యతగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథం, ఉపాధ్యాయురాలు రెడ్డి సునీత, గ్రామస్తులు జె.బాలసుబ్రమణ్యం, టీ చంగయ్య, జె.మార్కండేయ, ఏ.వెంకటసుబ్బయ్య, ఎం గోవిందయ్య, డి.మునిరత్నం, అనిత, సుమతి, మహిళలతో పాటు మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్టు అసిస్టెంట్ డాక్టర్.ఎం.ఇంద్రాణి పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో ఫుడ్ అండ్ హెల్త్ మేళా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పోషకాహార మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫుడ్ అండ్ హెల్త్ మేళ నిర్వహించారు. ఈ మేళ వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఎం ఎస్ సి హోమ్ సైన్స్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ, బి వోకేషనల్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినిలు తయారుచేసిన ఆహార పదార్థాలను విక్రయించారు. ఈ మేళాలో ఏర్పాటు చేసిన రాగి, మునగాకు పిట్టు, అరటి పువ్వు వడ, నాన్ వెజ్ పచ్చళ్ళు, ఆకుకూరపొడులు, వివిధ రకాలైన పండ్ల రసాలు సందర్శకులని ఆకర్షించాయి. అలాగే బాడీ మాస్ ఇండెక్స్, శరీరంలో ఉన్న కొవ్వు విశ్లేషణ పరికరాన్ని ఉపయోగించి కొవ్వుని కొలమానం చేశారు. వీటి ఆధారంగా తీసుకోవాల్సిన పౌష్టికాహారాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్యులు ఉమ, రిజిస్ట్రార్ రజని, సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ వాణి, సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సుజాతమ్మ, హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బిందు, ప్రొఫెసర్ ఏం అరుణ, ప్రొఫెసర్ విజయ్ జ్యోతి, డాక్టర్ శిరీష, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## అడ్వెర్స్ డ్రగ్ రియాక్షన్ రిపోర్టింగ్ అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేషనల్ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళ యూనివర్సిటీలో అడ్వెర్స్ డ్రగ్ రియాక్షన్ రిపోర్టింగ్ కల్చర్ ఫర్ పేషెంట్ సేఫ్టీ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వి మెడికల్ కళాశాల ఫార్మకో విజిలెన్స్ అసోసియేట్ డాక్టర్ ఆర్ రాజలక్ష్మి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. రోగి భద్రతను మెరుగుపరచడంలో అడ్వెర్స్ డ్రగ్ రియాక్షన్ రిపోర్టింగ్ ప్రాముఖ్యతను వివరించారు. హెల్త్‌కేర్ సెక్టార్‌లో ఓపెన్ రిపోర్టింగ్ సంస్కృతిని పెంపొందించే వ్యూహాలను, సమయానుకూలమైన డాక్యుమెంటేషన్ ప్రాముఖ్యతను, ఇది మెరుగైన రోగి ఫలితాలకు ఎలా దారితీస్తుందో వివిధ కేసు స్టడీస్ ద్వారా చర్చించారు. ఈ కార్యక్రమానికి బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థినులు పాల్గొన్నారని, ఇటువంటి సమకాలీన అంశాలు ఎంతో ఉపయోగకరమని ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్. ఎస్ జోష్నా రాణి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, ఫార్మసీ విభాగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ ఇందిరా ముజిబ్ తెలిపారు.

## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరులోని సుబ్బారాం డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు ఎయిడ్స్ పైఅవగాహన సదస్సును జన చేతన స్వచ్ఛంద సేవ సంస్థ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసుబ్బారాం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇక ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## తొండమాన్ పురంలో పండ్లు, దుస్తులు పంపిణీ చేసిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శుక్రవారం తొండమాన్ పురంలో వృద్ధులు సంక్షేమ కేంద్రంలో వృద్ధులకు చీర జాకెట్స్, పంచె టవల్స్, దుప్పట్లు, వివిధ రకాల పండ్లలను వృద్ధులందరికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసమే జన్మించిన అజాతశత్రువుగా ప్రపంచదేశాల్లో ఖ్యాతించబడిన మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతున్నది. రాజకీయ నాయకుని పుట్టినరోజులు అంటే కేక్స్ కట్ చేయడం, టపాకాయలు కాల్చడం, హంగామాలు చేయడం జరుగుతుందన్నారు. కానీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పేదలకు ఉపయోగపడే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కోలా ఆనంద్ వెల్లడించారు. ప్రతిరోజు ఒక్కొక ఏరియాలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందులకు బిజెపి నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నారని కోలా ఆనంద్ తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, వృద్ధుల సంక్షేమ కేంద్రం మేనేజరు సదాశివపురం కందప్పా రెడ్డి, సుబ్రమణ్యం రాజు, జ్ఞానగారి పోలయ్య, ఎన్. గోపి, సి. సుబ్రమణ్యం, మాధవ రెడ్డి, సజ్జా హరీష్, టి. చెంచు రెడ్డి, నాని, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో పౌష్టికాహార మహోత్సవాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సరియైన పౌష్టికాహారంతోనే వ్యాధి నిరోధకం పిల్లలలో ఎదుగుదల ఏర్పడుతుందని రామచంద్రపురం మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల లో నిర్వహించే పోషకాహార వారోత్సవాల సందర్భంగా కమ్మ కండ్రిగ పంచాయతీలోని మిట్ట కండ్రిగ కమ్యూనిటీ హాలు నందు శుక్రవారం శిశు మహిళా సంక్షేమ శాఖ ద్వారా కార్యక్రమం ఏర్పాటు చేశారు.పౌష్టికాహార ఉపయోగాన్ని ఘనంగా నిర్వహించారు.



పౌష్టికాహార చక్రాన్ని చిత్రీకరించి వివరించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు చిన్నపిల్లలు కిశోర బాలికల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. వివిధ పోషక విలువలు కలిగిన బలవర్ధకమన పోషక ఆహారాన్ని అంగనవాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలియజేశారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే గాక పిల్లలు చురుకుదనం పొంది, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవచ్చునని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా లబ్ధిదారులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో చంద్రగిరి సిడిపిఓ ప్రదీప, చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ జెడి జగన్, కమ్మకండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ వేణుగోపాల్ నాయుడు, మండల తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో శ్రీనివాసులు, రామచంద్రపురం సెక్టర్ సూపర్వైజర్ పవన్ శ్రీ, రాయల చెరువు సెక్టార్ సూపర్వైజర్ రేవతి, అంగన్వాడి కార్యకర్తలు, టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన రెడ్డి వారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం నాయకులతో విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి వీడ్కోలు పలకడం జరిగింది.



## కూటమి పాలనలో బీసిలకు పునర్జీవం



**తిరుపతి(ప్రెస్‌క్లబ్) మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పోటీలు ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పాలనలో బీసీలకు పునర్జీవం లభించిందని టీడీపి పార్లమెంట్లు బీసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో బీసిలకు తీరని అన్యాయం చేశారని, 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసిలకు రక్షణ చట్టం, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇలా అనేక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గతంలో బీసిలకు ముఖ్యమంత్రి ఆధరణ పథకం ద్వారా ఉపాది వస్తువులను అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మేడికుర్తి విశ్వనాథం అశోక్, సత్యవతి, శ్రీరాములు, ఆముదాల తులసీదాస్, రామయ్య పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొట్టిడి మధు శేఖర్ రాజీనామా



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైకాపా నాయకులు. మాజీ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన కొట్టిడి మధుశేఖర్ వైయస్సార్ పార్టీకి రాజీనామా చేస్తు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో తిరుమల లడ్డు కోసం వినియోగించే నెయ్యి సంబంధించి వస్తున్న ఆరోపణలతో ఆవేదనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు. తిరుమలలో ప్రసాదాలు తయారీలో జరిగిన కల్తీ నెయ్యికు సంబంధించి భారతదేశంలోని హిందువులు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నవి ఈ విధానాన్ని ఏ ఒక్క హిందువు కూడా సమర్థించదు సహించదు తిరుమల ప్రసాదం లడ్డు మరియు జిలేబి. వడలకు ప్రపంచ ఖ్యాతి ఉంది విదేశాలకు వెళ్లేవారు కూడా తిరుమల ప్రసాదాన్ని ఇక్కడ నుండి తీసుకుపోయి అక్కడ మన హిందువులకు ఇచ్చే ఆనవాయితీ కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది. ఈ యొక్క ఆనవాయితీని ఇప్పటికీ కూడా చాలా మంది హిందువులు పాటిస్తున్నారు. ప్రసాదాలలో కల్తీ నెయ్యి కుంభకోణంలో ఎవరి పాత్ర ఉందో విచారణ జరిపించి వారందరినీ కఠినంగా శిక్షించాలని ఇప్పుడున్న కుటమి ప్రభుత్వాన్ని వెంకటేశ్వర స్వామి భక్తుడిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.